



మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక


ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 49 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | మంగళవారం 18 ఫిబ్రవరి 2025 | వెల : 2-00


## జనసేన ఆవిర్భావ వేడుకలపై
# కీలక నిర్ణయం

మార్చి 14న పిఠాపురంలో జనసేన ఆవిర్భావ వేడుకలు

పవన్ ప్రతిపాదన మేరకు నిర్ణయం

జనసేన ఘన విజయం తర్వాత తొలి ఆవార్భావ వేడుకలు



జనసేన ఆవిర్భావ వేడుకలకు సంబంధించి ఆ పార్టీ కీలక ప్రకటన చేసింది. మార్చి 14న జనసేన ఆవిర్భావ వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకలను జనసేనాని పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురంలో నిర్వహించాలని జనసేన నిర్ణయించింది. సార్వత్రిక ఎన్నికల్లో జనసేన 100 శాతం స్ట్రైక్ రేట్ తో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వ ఏర్పాటులో జనసేన కీలకపాత్రను పోషించింది. ఘన విజయం తర్వాత మొదటి ఆవిర్భావ సభ కావడంతో... సభకు భారీ ఏర్పాట్లు చేయనున్నారు. పవన్ కల్యాణ్ ప్రతిపాదన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.



## ప్రత్యేక హోల్డింగ్ జోన్లను ఏర్పాటు

- ఢిల్లీ రైల్వే స్టేషన్ తొక్కిసలాట ఘటన... రైల్వే శాఖ కీలక నిర్ణయం
- అత్యధిక రద్దీ కలిగిన 60 స్టేషన్లలో శాశ్వత హోల్డింగ్ జోన్ల ఏర్పాటు
- స్టేషన్లలో రద్దీ నియంత్రణకు ఏఐని వినియోగించుకోనున్న రైల్వే శాఖ

## జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా
# తిరుపతి

- ఆలయాలకు ఆగమ స్వేచ్ఛ!
- వైదిక వ్యవహారాల్లో సర్కారు జోక్యం ఉండదు
- ప్రతి రాష్ట్ర రాజధానిలో శ్రీవారి ఆలయం!
- రూ.6 లక్షల కోట్ల 'ఆలయ ఆర్థికం'
- అర్చకుల వేతనాలు పెంచాం
- ఆలయాల అభివృద్ధికి రూ.138 కోట్లు ఖర్చు చేశాం
- గుళ్ల రక్షణకు ప్రత్యేక కమిటీ

'ఆలయాల సదస్సు'లో చంద్రబాబు

- ప్రపంచవ్యాప్తంగా 1,500కు పైగా పాలక కమిటీల ప్రతినిధుల రాక
- మహారాష్ట్ర, గోవా సీఎంలు కూడా
- ఇది వసుధైక కుటుంబ స్ఫూర్తి: ప్రధాని



**స్వర్ణసాగరం తిరుపతి**

'దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవేంకటేశ్వరుడి ఆలయం నిర్మించాలనేది నా ఆకాంక్ష. అలాగే హిందువులున్న ప్రతి దేశంలోనూ శ్రీవారి ఆలయం ఉండాలని ఆశిస్తున్నాను' అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రయాగరాజ్‌లో మహాకుంభమేళా జరుగుతున్న తరుణంలోనే తిరుపతిలో ఆలయాల మహాకుంభ్ ప్రారంభమవుతుండడం అదృష్టదాయకమన్నారు. సోమవారం సాయంత్రం తిరుపతి ఆశా కన్వెన్షన్‌లో అంతర్జాతీయ ఆలయాల సదస్సు-ప్రదర్శన (ఇంటర్నేషనల్ టెంపుల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పో-ఐటీసీఎక్స్-2025) ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మూడు రోజులు జరిగే ఈ సదస్సుకు రాష్ట్రప్రభుత్వం ఆతిథ్యం ఇస్తోంది. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర, గోవా ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడణవీస్, ప్రమోద్ సావంత్, కేంద్ర మంత్రి శ్రీపాద యశోనాయక్ కూడా హాజరయ్యారు. దేశానికి సరైన సమయంలో నరేంద్ర మోదీ వంటి నాయకుడు లభించాడని, వికసిత్ భారత్ లక్ష్యంగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రధాని కృషి చేస్తున్నారని చంద్రబాబు ఈ సందర్భంగా ప్రశంసించారు.రాష్ట్రంలో ఆలయాలకు స్వతంత్ర ప్రతిపత్తి ఇస్తామని.. ముఖ్యంగా వైదిక, ఆగమ వ్యవహారాల్లో ప్రభుత్వ జోక్యం ఉండదని సీఎం స్పష్టం చేశారు. గుళ్ల రక్షణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామని.. ఇటీవలే దేవదాయ శాఖ చట్టాన్ని సవరించామని తెలిపారు. అర్చకుల పారితోషికాలు పెంచామని గుర్తు చేశారు. 'గత ఏడెనిమిది నెలల్లో ఆలయాల అభివృద్ధికి రూ.138 కోట్లు ఖర్చు చేశాం. వేద విద్య అభ్యసించిన వారికి ఆలయాల్లో పని దొరికేదాకా నెలవారీ భృతి ఇస్తున్నాం. ప్రతి ఆలయ ట్రస్టు బోర్డులో బ్రాహ్మణులు, - మిగతా3లో

# తొలగించే ఆలోచన లేదు

## గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో మంత్రి



**అమరావతి :**

గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల్లో కొందరిని తొలగిస్తారనే అపోహలు ఉన్నాయని, తొలగించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని రాష్ట్ర గ్రామ, వార్డు సచివాలయాలశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఉద్యోగుల రేషనలైజేషన్, పని పరిస్థితులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు.సచివాలయంలో సోమవారం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాలతో రేషనలైజేషన్, ఉద్యోగుల సమస్యలపై మంత్రి, జివిస్ డబ్ల్యుఎస్ అధికారుల బృందం చర్చలు జరిపింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సచివాలయాలను పునర్ వ్యవస్థీకరించడం, ఉద్యోగులకు దిశానిర్దేశం చేయడం, పాలనలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతకు అనుగుణంగా మార్చడం అవసరమన్నారు. - మిగతా3లో

## మహాకుంభమేళాలో మంత్రి లోకేష్
# దంపతుల పుణ్యస్నానాలు



**స్వర్ణసాగరం అమరావతి**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో కోట్లాది మంది భక్తులు పాల్గొన్నారు. త్రివేణి సంగమంలో కోట్లాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ప్రధాని మోదీ నుంచి వీఐపీలు, ప్రముఖులు, సామాన్య ప్రజలు ఇలా ఎంతో మంది పుణ్యస్నానాలు చేశారు. తాజాగా ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దంపతులు కూడా మహాకుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణి సంగమం షాహి స్నానఘట్టంలో సాంప్రదాయబద్ధంగా స్నానాన్ని ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులు ఇచ్చారు లోకేష్ దంపతులు. ఆపై పితృదేవతలను స్మరించుకుంటూ బ్రాహ్మణులకు వస్త్రదానం చేశారు. పూర్వీకులకు మోక్షమార్గాన్ని ప్రసాదించాలంటూ గంగాదేవిని ప్రార్థించారు. కుంభమేళా ప్రాంగణంలో ప్రతిధ్వనించే కీర్తనలు, నదీ సంగమం వద్ద - మిగతా3లో



## నూతన సిఇసిగా
# జ్ఞానేష్‌కుమార్

**స్వర్ణసాగరం న్యూఢిల్లీ :**

భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సిఇసి)గా జ్ఞానేష్ కుమార్‌ను నియమితులయ్యారు.ఈ మేరకు సోమవారం రాత్రి పొద్దుపోయిన తరువాత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆయనతోపాటు ఎన్నికల కమిషనర్‌గా వివేక్‌జోషిని నియమించారు. అంతకు ముందు నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకానికి సంబంధించి ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశం జరిగింది. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా నూతన కమిటీ నియామకం చేస్తున్నదని, సుప్రీంకోర్టులో తీర్పు వచ్చే వరకు ఓపిక పట్టాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. అయినప్పటికీ నూతన సిఇసిగా జ్ఞానేష్ కుమార్ నియామకానికే కేంద్రం మొగ్గుచూపింది. 2029 జనవరి 26 వరకూ ఆయన సిఇసిగా కొనసాగనున్నారు. ప్రస్తుత సిఇసి రాజీవ్ కుమార్ పదవీ కాలం మంగళవారంతో ముగియనుంది. జ్ఞానేష్‌కుమార్ కేరళ కేడర్‌కు చెందిన 1989 బ్యాచ్ ఐఎఎస్ అధికారి. అంతకు ముందు ఆయన హెూం మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలోని సహకార, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖల కార్యదర్శిగా పనిచేసి, పదవీ విరమణ పొందారు.

## ఇది ప్రజాస్వామ్య
# ప్రభుత్వమేనా?

### వల్లభనేని వంశీకు వైఎస్ జగన్ పరామర్శ

### టీడీపీ కార్యకర్తలు వెళ్లి వారిని బెదిరించి, భయపెట్టడం కరెక్టేనా?

### సత్యానికి కట్టుబడి నిజాలు చెప్పినందుకు దళిత యువకుడ్ని పోలీసులను పంపించి మరీ వేధించడం ఎంతవరకు కరెక్ట్?

**స్వర్ణసాగరం తాడేపల్లి**

రేపు (మంగళవారం) వల్లభనేని వంశీని వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించనున్నారు. కూటమి నేతల అక్రమ కేసులో అరెస్టయిన వంశీ ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో ఉన్నారు. వల్లభనేని వంశీ అక్రమ అరెస్ట్ నేపథ్యంలో వైఎస్ జగన్ ఇప్పటికే ఆయన సతీమణి పంజకశ్రీని ఫోన్‌లో పరామర్శించారు. రేపు విజయవాడ జిల్లా జైలుకు వెళ్లి పరామర్శించనున్నారు. ఇటీవలే మాజీ ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ అరెస్ట్, కొఠారు అబ్బయ్య చౌదరిపై పెట్టిన అక్రమ కేసు వ్యవహారంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. తీవ్ర అధికార దుర్వినియోగంతో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అక్రమ అరెస్టులు చేస్తూ.. అసలు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని కూటమి ప్రభుత్వంపై మండిడ్డారు. వంశీ విషయంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కార్ వ్యవహరిస్తున్న తీరు అత్యంత అన్యాయంగా ఉంది. గన్నవరం కేసులో తనపై - మిగతా3లో



# ఆ వ్యాఖ్యలతో మాకేంటి సంబంధం

- కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జి జై రాం రమేష్
- అది శామ్ పిట్రోడో వ్యక్తిగత అభిప్రాయం
- దానితో పార్టీకి సంబంధం లేదు
- శామ్ పిట్రోడో చేసిన వ్యాఖ్యలు పార్టీపై ఎటువంటి ప్రభావం చూపదు

మీ కలం - సామాన్యుడి బలం
RNI No : APTEL/2010/15906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



## పార్లమెంటులో అబద్ధం చెప్పిన ఎంపీ..

# ఫైన్ విధించిన కోర్టు

ఇండియాలో పలువురు నేతలు ప్రత్యర్థి పార్టీలపై ఆరోపణలు చేయడం సర్వసాధారణం. అదే పార్లమెంటులో అబద్ధపు ఆరోపణలు చేస్తే మాత్రం తీవ్రంగా పరిగణిస్తారు. కానీ ఇలాంటి అబద్ధపు ఆరోపణలు పార్లమెంటులో చేయడం ఇతర దేశాల్లో నేరంగా పరిగణిస్తారు. ఈ క్రమంలోనే సింగపూర్‌లో భారత సంతతికి చెందిన ప్రతిపక్ష నేత ప్రీతమ్ సింగ్‌ను పార్లమెంటరీ కమిటీ ముందు అబద్ధం చెప్పిన ఆరోపణలపై కోర్టు దోషిగా నిర్ధారించింది. దీనికి సంబంధించి ఆయనకు 14,000 సింగపూర్ డాలర్లు (దాదాపు 9 లక్షల రూపాయలు) జరిమానా విధించింది.



**జైలు శిక్ష లేదా..**

సింగపూర్ రాజ్యాంగం ప్రకారం ఒక ఎంపీ పార్లమెంటులో అబద్ధం చెప్పినట్టైతే ఆయనకు కనీసం ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తారు. లేదంటే కనీసం 10,000 సింగపూర్ డాలర్ల జరిమానా విధించబడుతుంది. ఈ విధంగా శిక్ష పొందిన ఎంపీ తన సీటును కూడా కోల్పోయే ఛాన్సుంది. దీంతోపాటు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హుడు అవుతారు. అయితే ఈ ఎంపీకి జరిమానా తక్కువ ఉండటం వల్ల వచ్చే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేసేందుకు ఛాన్స్ ఉందని అక్కడి ఎన్నికల సంఘం తెలిపింది. దీంతో ఈ కఠినమైన శిక్ష నుంచి భారత సంతతి సింగపూర్ ఎంపీ తప్పించుకోగలిగాడు. దీంతోపాటు ఆయన వచ్చే ఎన్నికల్లో కూడా పోటీ చేయవచ్చు.

**ఇండియాలో మాత్రం..**

సింగపూర్‌లో 48 ఏళ్ల మాజీ వర్కర్స్ పార్టీ ఎంపీ రయీస్ ఖాన్‌పై ఆయన 2021లో తప్పుడు ఆరోపణలు చేసినట్లు ఒప్పుకున్నాడు. ఈ విషయంపై పార్లమెంటరీ కమిటీ దర్యాప్తు ప్రారంభించి, ఆయన అబద్ధపు ఆరోపణలు చేశారని నిర్ధారించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పార్లమెంట్లలో అబద్ధం చెప్పిన విషయంలో రూల్స్ వేర్వేరుగా ఉన్నాయి. భారతదేశంలో ఎవరైనా ఎంపీ ఉద్దేశపూర్వకంగా అబద్ధం చెప్పినట్లయితే, అది రుజువైతే, అతనిని పార్లమెంటు నుంచి సస్పెండ్ చేయవచ్చు. తీవ్రత ఆధారంగా చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవచ్చు.

**ఇతర దేశాలలో ఎలాగంటే..**

బ్రిటిష్ పార్లమెంటులో అబద్ధపు ఆరోపణలు చేయడం నేరంగా పరిగణిస్తారు. ఒక ఎంపీ పార్లమెంటులో అబద్ధం చెబితే, అతనిపై జరిమానా, జైలు శిక్ష లేదా సభ్యత్వం రద్దు చేయడం వంటి తీవ్రమైన శిక్షలు ఉంటాయి. బ్రిటన్‌లో పార్లమెంటరీ కార్యకలాపాలను మోసం చేయడం చాలా తీవ్రమైనదిగా పరిగణించబడుతుంది. అమెరికా పార్లమెంటులో కూడా అబద్ధం చెప్పడం తీవ్రమైన నేరంగా ఉంటుంది. పార్లమెంటులో అబద్ధం చెప్పిన ఎంపీ నేరపూరిత అభియోగాలను ఎదుర్కొంటారు.

# ఆ వ్యాఖ్యలతో మాకేంటి సంబంధం

**న్యూఢిల్లీ:** భారత్ కు చైనా శత్రువు కాదంటూ ఇండియన్ ఓవర్‌సీస్ కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై తమకేమీ సంబంధం లేదని అంటోంది ఈ వ్యవహారంపై జాతీయ కాంగ్రెస్ పార్టీ. దీనిపై కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జి జై రాం రమేష్ స్పందించారు. అది శామ్ పిట్రోడో వ్యక్తిగత అభిప్రాయమని, దానితో పార్టీకి సంబంధం లేదన్నారు. శామ్ పిట్రోడో చేసిన వ్యాఖ్యలు పార్టీపై ఎటువంటి ప్రభావం చూపదని జై రాం రమేష్ క్లారిటీ ఇచ్చారు. చైనాపై శామ్ పిట్రోడా వ్యక్తం చేసిన అభిప్రాయాలు ఖచ్చితంగా భారత జాతీయ కాంగ్రెస్ అభిప్రాయాలు కావన్నారు. చైనా అతిపెద్ద విదేశాంగ, భద్రత విధానంతో పాటు మనకు ఆర్థిక సవాలుగా మిగిలిపోయింది అని జైరాం రమేష్ పేర్కొన్నారు. దీనికి తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు జై రాం రమేష్ కాగా, పొరుగు దేశం చైనాను శత్రువులా చూడొద్దని సంచలన వ్యాఖ్యలు చేసిన శామ్ పిట్రోడో.. లేదంటే చైనా నుంచి వచ్చే ముప్పు ఊహించని విధంగా ఉంటుందని హెచ్చరించారు.




భారత్ తన వైఖరి మార్చుకొని చైనాను శత్రువులా చూడటం మానుకోవాలని సూచించారు. తొలినుంచి చైనాతో భారత్ అనుసరిస్తున్న ఘర్షణాత్మక వైఖరి ఇరుదేశాల మధ్య శత్రుత్వాన్ని పెంచుతోందని శామ్ పిట్రోడా తాజాగా ఓ వార్తాసంస్థకు ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. చైనా నుంచి భారత్‌కు ఏం ముప్పుందో తనకు అర్థం కావడం లేదన్నారు. చైనా పట్ల మన దేశ వైఖరి మొదటిరోజు నుంచి ఘర్షణాత్మకంగానే ఉందన్నారు. ఇప్పటికైనా భారత్ వైఖరిని మార్చుకోవాలని సూచించారు. ఇది కేవలం చైనా విషయంలోనే కాదని, ఇతర దేశాలకు కూడా వర్తిస్తుందని చెప్పారు. అమెరికా కూడా చైనాను శత్రువులా చూస్తూ భారత్‌కు కూడా అదే అలవాటు చేస్తోందని విమర్శించారు. గతంలో కూడా పలు అంశాలపై పిట్రోడా వివాదాస్పద వ్యాఖ్యలు చేసి తాను ఇరకాటంలో పడి కాంగ్రెస్ పార్టీని కూడా ఇరకాటంలో పడేశారు. కాగా, భారత్,చైనా సంబంధాలు అంతంత మాత్రమే ఉన్న వేళ పిట్రోడా చైనాను ఎక్కువ చేసి చూపిస్తూ మాట్లాడడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బీజేపీ నేతలు పిట్రోడాపై ఫైర్ అవుతున్నారు. దాంతో కాంగ్రెస్ దిగివచ్చింది. తమ పార్టీకి శామ్ పిట్రోడో వ్యాఖ్యలతో ఎటువంటి సంబంధం లేదంటూ జై రాం రమేష్ వ్యాఖ్యానించడం అందుకు ఉదాహరణ.

## జయలలిత ఆస్తులు తమిళ ప్రభుత్వానికే

# 4 వేల కోట్లు వరకు ఉంటుందని అంచనా

**చెన్నై :** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే అధినేత్రి దివంగత జయలలితకు సంబంధించిన ఆస్తులను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగిస్తున్నట్లు సీబీఐ కోర్టు నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన ప్రక్రియ పూర్తయ్యింది. ఈ నేపథ్యంలోనే 27 కేజీల జయలలిత బంగారు ఆభరణాలతోపాటు వజ్రాలు, వజ్రాల హారాలు, పచ్చలు, వెండి వస్తువులన్నీ కలిపి 3 భారీ ట్రంకు పెట్టెల్లో బెంగళూరు నుంచి చెన్నైకి చేరుకున్నాయి. ఈ ఆభరాణాల్లో 1.2 కిలోల బంగారు వడ్డానం, 1.5 కిలోల బంగారు ఖడ్గం, బంగారు కిరీటం, బంగారు పెన్ను తదితర వస్తువులు ఉన్నాయి. ట్రెజరీ బాక్సుల్లో మొత్తం రూ.2,20,384 పాత కరెన్సీ నోట్లను కూడా తీసుకొచ్చారు. ఈ నోట్లను తీసుకొని చెల్లుబాటయ్యే కరెన్సీని తమిళనాడు ప్రభుత్వానికి అందజేయాలని ఆర్బీఐని కోర్టు కోరింది. కోర్టు జప్తు చేసిన చీరలు, చెప్పులు ముందుగానే తిరిగి ఇచ్చేసిన విషయం తెలిసిందే.ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో జయలలిత 2014లో దోషిగా తేల్చారు. ఆమె ఆస్తులతోపాటు చెన్నై, తంజావూరు, చెంగల్‌పట్టు, తిరువళ్లూరు, తిరువారూరు, తూత్తుకుడిలో 1526.16 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఆరు కంపెనీల ఆస్తులను కూడా అధికారులు జప్తు చేశారు. ఆ తర్వాత హైకోర్టు నిర్దోషిగా ప్రకటించింది. అయితే 2016లో రాష్ట్రానికి సంబంధించిన అప్పీలు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉండగానే జయలలిత కన్నుమూశారు. జప్తు చేసుకున్న సమయంలో ఈ ఆస్తుల విలువను 913.14 కోట్లుగా అధికారులు మదింపు వేయగా.. అది నేడు కనీసం రూ.4,000 కోట్లుగా ఉండొచ్చని అనధికారికంగా తెలుస్తోంది.అధికారులు జప్తు చేసినవాటిల్లో పొలాలు, నివాసాలకు సంబంధించిన దస్తావేజులు, 11,300 పట్టు చీరలు, 250 శాలువాలు, 12 రిఫ్రిజిరేటర్లు, 10 టీవీలు, 8 వీసీఆర్‌లు, 740 జతల పాదరక్షలు, 610 వెండి వస్తువులు,





27 కిలోల బంగారు ఆభరణాలు ఉన్నాయి. 7,040 గ్రాముల 468 వజ్రఖచిత బంగారు ఆభరణాలతో కలిపి మొత్తం 1606 వస్తువులను ట్రంకు పెట్టెల్లో తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించే ప్రక్రియ శుక్రవారం జరిగింది. శనివారానికి ఆ రాష్ట్ర అధికారులు సరిచూసుకోవడంతో న్యాయసంబంధ వ్యవహారం పూర్తిగా ముగిసిందని కిరణ్ జవళి వివరించారు.బెంగళూరు పరప్పన అగ్రహార జైలులో ఇప్పటి వరకు జయలలిత ఆస్తులు, పత్రాలను భద్రపరిచారు. 10,000 చీరలు, 750 జతల చెప్పులు, 27 కిలోల బంగారం, వజ్రాభరణాలు, రత్నాలు, 601 కిలోల వెండి వస్తువులు, 1,672 ఎకరాల వ్యవసాయ భూముల పత్రాలు, నివాసాలకు సంబంధించిన దస్తావేజులు, 8,376 పుస్తకాలు తదితరాలను తీసుకు వెళ్లేందుకు భారీ భద్రతతో అధికారులు ఆరు ట్రంకు పెట్టెలు తీసుకువచ్చారు. న్యాయమూర్తి హెచ్ఎన్ మోహన్ సమక్షంలో వాటిని అధికారులకు అప్పగించారు.

మేమే వారసులం.. మాకే ఆస్తులు అప్పగించాలి

తాము జయలలితకు వారసులమని, ఆ ఆస్తులను తమకే అప్పగించాలని జె.దీపక్, జె.దీప అనే వ్యక్తులు వేసుకున్న అర్జీని కర్ణాటక హైకోర్టు ఇదివరకే కొట్టివేసింది. దాన్ని సవాల్ చేస్తూ వారు అత్యున్నత సుప్రీకోర్టులో వేసిన పిటిషన్‌నూ అక్కడి ధర్మాసనం కొట్టేసింది. అక్రమాస్తుల కేసు విచారణకు ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు, ఆస్తులు భద్రపరచడం, సిబ్బంది నియామకం తదితరాలకు సంబంధించి తమిళనాడు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.13 కోట్లు కర్ణాటకకు సమకూరినట్లు కర్ణాటక ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిరణ్ జవళి తెలిపారు.

## సంకెళ్లతో మోదీ కార్టూన్..
## తమిళ వెబ్ పత్రికపై కేంద్రం వేటు

రెండు రోజులుగా నిలిచిపోయిన 'వికటన్' ప్రసారాలు

సరైన పత్రాలు లేకుండా తమ దేశంలో నివసిస్తున్న వారిని వెనక్కి పంపుతున్న అమెరికా వారికి సంకెళ్లు వేస్తుండటం తీవ్ర విమర్శలకు కారణమైంది. ఇప్పటి వరకు భారత్ చేరుకున్న మూడు విమానాల్లోని వలసదారులకు ఇలాంటి పరిస్థితే ఎదురైంది. ఇంత జరుగుతున్నా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పెదవి విప్పకపోవడాన్ని ప్రశ్నిస్తూ తమిళనాడు డిజిటల్ మ్యాగజైన్ 'వికటన్' ఈ నెల 10న ప్రచురించిన కార్టూన్ తీవ్ర వివాదాస్పదమైంది.



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ముందు మోదీ సంకెళ్లతో కూర్చున్నట్టుగా ఉన్న కార్టూన్‌ను ప్రచురించింది. ఇది మోదీని కించపరిచేలా ఉందంటూ తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై ఈ నెల 15న కేంద్ర సమాచార మంత్రి ఎల్.మురుగన్‌కు, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్ పర్సన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో గత రెండు రోజులుగా 'వికటన్' పోర్టల్ ప్రసారాలు నిలిచిపోయాయి. దీంతో స్పందించిన 'వికటన్' యాజమాన్యం.. వెబ్‌సైట్ బ్లాక్ కావడానికి గల కారణాలు తెలుసుకుంటున్నట్టు తెలిపింది. కేంద్ర సమాచార మంత్రిత్వశాఖను సంప్రదిస్తామని పేర్కొంది. మరోవైపు, వెబ్‌సైట్‌ను నిలిపివేయడాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, తమిళిగ వెట్రి కళగం పార్టీ నేత, ప్రముఖ నటుడు విజయ్, కాంగ్రెస్ పార్టీ తమిళనాడు చీఫ్ సెల్వపెరుంతగై సహా పలువురు ఖండించారు. బీజేపీ ఫాసిస్టు ధోరణికి ఇంతకుమించిన ఉదాహరణ అక్కర్లేదని దుమ్మెత్తి పోశారు.

## ఢిల్లీలో ప్రభుత్వాన్ని నడిపే సామర్థ్యం గల నేతలు బీజేపీలో లేరు

**బీజేపీ నుండి గెలిచిన ఎమ్మెల్యేల్లో ఎవరికీ పాలనా సామర్థ్యం లేదని చురక**


**48 మందిలో ఒక్కరిపై కూడా మోదీకి విశ్వాసం లేదన్న అతిషి**

**ప్రభుత్వాన్ని నడిపే సత్తా లేనివారు ప్రజల అభివృద్ధి కోసం ఎలా పని చేస్తారని ప్రశ్న**

ముఖ్యమంత్రి పదవిని చేపట్టి ప్రభుత్వాన్ని నడిపే సామర్థ్యం గల నేతలు ఎవరూ లేనందునే బీజేపీ ఇంకా అభ్యర్థిని ప్రకటించడం లేదని మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేత అతిషి ఎద్దేవా చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దాదాపు పది రోజుల క్రితం వెలువడ్డాయి. విజయం సాధించిన బీజేపీ... సీఎం అభ్యర్థిని మాత్రం ఇంకా ఖరారు చేయలేదు. ఈ నేపథ్యంలో అతిషి స్పందించారు. ఎన్నికల్లో గెలుపొందిన 48 మంది బీజేపీ ఎమ్మెల్యేల్లో ఒక్కరిపై కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విశ్వాసం లేదని విమర్శించారు. అందుకే కొత్త ముఖ్యమంత్రిని ప్రకటించడానికి బీజేపీ వెనుకడుగు వేస్తోందన్నారు. దేశ రాజధానిలోనే ప్రభుత్వాన్ని నడిపే సత్తాలేని వారు ఇక ప్రజల అభివృద్ధి కోసం ఎలా పనిచేస్తారని ప్రశ్నించారు. కాగా, ఈ నెల 20న కొత్త ప్రభుత్వం కొలువుదీరనుందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

## చైనా మన శత్రువు కాదు..

**శామ్ పిట్రోడో మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ: తరచు వివాదాస్పద వ్యాఖ్యలతో రాజకీయ దుమారం రేపే కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. చైనా నుంచి వచ్చే ముప్పు ఊహించని విధంగా ఉంటుందని, చైనాను శత్రువుగా చూడటం భారత్ మానుకోవాలని సూచించారు. ఆయన వ్యాఖ్యలపై బీజేపీ ఘాటుగా స్పందించింది. చైనా పట్ల కాంగ్రెస్‌కు ఉన్న అతిమోహానికి పిట్రోడా వ్యాఖ్యలు అద్దంపడుతున్నాయని పేర్కొంది. చైనా పట్ల భారత్ ఘర్షణాత్మక వైఖరి ప్రదర్శిస్తోందని, ఇకనైనా భారత్ తన వైఖరి మార్చుకోవాలని పిట్రోడా సూచించారు. "చైనా నుంచి భారత్‌కు వచ్చే ముప్పు ఏమిటో నాకు అర్థం కావడం లేదు. అమెరికా చైనాను తరచు శత్రువుగా పేర్కొంటూ భారత్‌కు కూడా అదే అలవాటు చేస్తోంది. ప్రస్తుతం అన్ని దేశాలు ఏకటాటిపైకి రావాల్సి సమయం ఆసన్నమైంది. ఘర్షణాత్మక వైఖరి అవసరం లేదు. మొదట్నించీ మనం అవలభింస్తున్న ఘర్షణాత్మక వైఖరి కొత్త శత్రువులను సృష్టిస్తోంది. భారత్‌కు సరైన మద్దతు దక్కడం లేదు. మనం ఈ వైఖరిని మార్చుకోవాలి. చైనాను శత్రువుగా ఊహించుకోవడం మానుకోవాలి" అని ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో శామ్ పిట్రోడా అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కలిసి చైనా నుంచి ఎదురయ్యే ముప్పును అదుపు చేయగలరా అని అడిగిన ప్రశ్నకు శామ్ పిట్రోడా ఈ సమాధానం ఇచ్చారు.

మండిపడిన బీజేపీ

చైనాను శత్రువుగా చూడటం మానుకోవాలని, డ్రాగెన్ నుంచి వచ్చే ముప్పే ఏమిటో తనకు అర్థం కావడం లేదని శామ్ పిట్రోడా చేసిన వైఖ్యలపై బీజేపీ గట్టి సమాధానం ఇచ్చింది. చైనా పట్ల కాంగ్రెస్ అతిమోహానికి 2008లో చైనా కమ్యూనిస్టు పార్టీతో కుదుర్చుకున్న అవగాహనే (%మీాఖ%) కారణమని విమర్శించింది. 40,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని చైనాకు ధారాదత్తం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ డ్రాగెన్ నుంచి ముప్పును గుర్తించడం లేదని బీజేపీ జాతీయ ప్రతినిధి తుహిన్ సిన్హా అన్నారు. మరో నేత అజయ్ అలోక్ సైతం ఇదే తరహా అభిప్రాయం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ సలహాదారు శామ్ పిట్రోడా అని, చైనా పీపుల్స్ లిబరేషన్ పార్టీతో రాహల్ గాంధీ రహస్య ఒప్పందం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. అక్సాయ్ చిన్ ప్రాంతాన్ని, యూఎన్ఎస్‌సీలో భారత్ సభ్యత్వాన్ని చైనాకు జవహర్‌లాల్ నెహ్రూ కట్టబెట్టారని, కాంగ్రెస్‌కు, చైనాకు మధ్య మైత్రీబంధం చాలా పాతదని చురకలు వేశారు.

## కుంభమేళాలో కొనసాగుతున్న భక్తుల తాకిడి...

యూపీలోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తుతున్నారు. కోట్లాదిగా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. ఈ క్రమంలో కుంభమేళా ప్రారంభమైన గత నెల 13వ తేదీ నుంచి ఇప్పటి వరకూ రికార్డు స్థాయిలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించినట్లు అధికారులు వెల్లండించారు. త్రివేణి సంగమంలో ఇప్పటి వరకూ 52 కోట్ల మందికిపైగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించినట్లు యోగి ఆదిత్యనాథ్ సర్కార్ ప్రకటించింది. దీంతో ప్రపంచంలోనే ఇంత మంది భక్తులు పాల్గొన్న మొదటి కార్యక్రమంగా కుంభమేళా రికార్డు సృష్టించింది. కాగా, జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా... ఈ నెల 26 వరకు కొనసాగనుంది. దాదాపు 45 రోజుల పాటు జరిగే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచం నలుమూలల నుంచి దాదాపు 40 కోట్ల మంది భక్తులు వస్తారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ముందుగా అంచనా వేసింది. అయితే, అంచనాలకు మించి భక్తులు తరలివస్తున్నారు.

## ప్రత్యేక హెూల్డింగ్ జోన్లను ఏర్పాటు



దేశ రాజధాని న్యూఢిల్లీలో రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు వెళ్లేందుకు ప్రయాణికులు పోటెత్తారు. ఈ నేపథ్యంలో జరిగిన తొక్కిసలాటలో పదుల సంఖ్యలో మృతి చెందారు. రైలు వద్ద, ప్లాట్‌ఫాంపై గందరగోళంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ పరిణామాల నేపథ్యంలో రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రైల్వే స్టేషన్‌లలో రద్దీని నియంత్రించే ఉద్దేశంలో భాగంగా ప్రత్యేక హెూల్డింగ్ జోన్లను ఏర్పాటు చేసేందుకు రైల్వే శాఖ సిద్ధమైనట్లుగా సమాచారం. దేశవ్యాప్తంగా అత్యధిక రద్దీ కలిగి ఉండే 60 రైల్వే స్టేషన్‌లలో శాశ్వత హెూల్డింగ్ ప్రాంతాలను నిర్మించాలని కేంద్ర రైల్వే శాఖ నిర్ణయించినట్లుగా సమాచారం. రైల్వే స్టేషన్‌లలో రద్దీ నియంత్రణ, విపత్తు నిర్వహణ కోసం కృత్రిమ మేథ (ఏఐ)ని వినియోగించుకోవాలని కూడా నిర్ణయించుకున్నట్లుగా సమాచారం. ఈ మేరకు స్థానిక అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ప్రయాణికులు హెూల్డింగ్ ప్రాంతాల వద్దకు వెళ్లడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. ఇందుకోసం గుర్తులు, ఆయా హెూల్డింగ్ ప్రాంతాలకు వెళ్లడానికి ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయనున్నారు.

మా కలం - సామాన్యుడి బలం
RNI No : APTEL/2020/15906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వమేనా?

-మొదటిపేజీ తరువాయి

టీడీపీ వారు ఒత్తిడి తెచ్చి, తప్పుడు కేసు పెట్టించారంటూ సాక్షాత్తూ జడ్జిగారి ముందు దళిత యువకుడు వాంగ్మూలం ఇచ్చి, అధికారపార్టీ కుట్రను బట్టబయలు చేస్తే, తమ బండారం బయటపడిందని, తమ తప్పులు బయటకు వస్తున్నాయని తట్టుకోలేక, దాన్నికూడా మార్చేయడానికి చంద్రబాబుగారు దుర్మార్గాలు చేస్తున్నారు. సత్యానికి కట్టుబడి నిజాలు చెప్పినందుకు దళిత యువకుడ్ని పోలీసులను పంపించి మరీ వేధించడం ఎంతవరకు కరెక్టు? వాంగ్మూలం ఇచ్చిన రోజే ఆ దళిత యువకుడి కుటుంబంపైకి పోలీసులు, టీడీపీ కార్యకర్తలు వెళ్లి వారిని బెదిరించి, భయపెట్టడం కరెక్టేనా? ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వమేనా?. మీ కక్షలు తీర్చుకోవడానికి ఇన్నిరకాలుగా వ్యవస్థలను వాడుకుని దుర్మార్గాలు చేస్తారా? సుప్రీంకోర్టు దృష్టిలో ఉన్న ఈ కేసులో, వారి ఆదేశాలను అనుసరించి దిగువ కోర్టు క్షుణ్ణంగా కేసును విచారిస్తుంటే, పెట్టింది తప్పుడు కేసంటూ వాస్తవాలు బయటకు వస్తుంటే మొత్తం దర్యాప్తును, విచారణను, చివరకు జడ్జిని, న్యాయ ప్రక్రియను అపహాస్యం చేయడం, అధికారముందనే అహంకారంతో మీరు చేస్తున్నది అరాచకం కాదా ఇది? అధికార దుర్వినియోగం కాదా? వంశీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. వంశీ భద్రతకు ఎలాంటి సమస్య వచ్చినా ఈ ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. . మరోవైపు దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి పై తప్పుడు కేసును తీవ్రంగా ఖండిస్తున్నాను. కళ్యాణ మండపం ప్రాంగణంలో అబ్బయ్య చౌదరి డ్రైవర్ టీడీపీ ఎమ్మెల్యే బూతులు తిట్టి.. తిరిగి అబ్బయ్య చౌదరిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం దుర్మార్గం. టీడీపీ ఎమ్మెల్యే ఏం తిట్టారో ఆ వీడియోను కోట్లమంది ప్రజలు చూశారు. మరి ఎవరిపై చర్యలు తీసుకోవాలి?. తప్పులు టీడీపీ వారు చేసి, వారిపై చర్య తీసుకోమని కోరితే.. పోలీసులు ఎదురు కేసులు పెట్టి అన్యాయంగా వ్యవహరిస్తున్నారు. అందులోనూ 307, అంటే హత్యాయత్నం కేసులు పెట్టడం ఏంటి? అందులోనూ బాధితులపైన. రాష్ట్రంలో దిగజారిన వ్యవస్థలకు ఈ ఘటన నిదర్శనం కాదా? చంద్రబాబుగారూ! ప్రజలకు ఇచ్చిన సూపర్-6, సహా ఇచ్చిన 143 హామీలు నిలబెట్టుకోలేక, ఒక్కదాన్నీ కూడా అమలు చేయక, అంతకుముందున్న పథకాలను సైతం రద్దుచేసి, ప్రజలను సంక్షోభంలోకి నెట్టారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి మా పార్టీకి చెందిన నాయకులను, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులు, తప్పుడు సాక్షులతో అక్రమ అరెస్టులకు(%×శ్రీశ్రీవస్థుశ్రీ ాాతీతీవర్ం%) దిగుతున్నారు. మీ తప్పులను ప్రజలే తమ డైరీల్లో రికార్డు చేసుకుంటూనే ఉన్నారు. తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిస్తున్నాం అని ఎక్స్‌లో వైఎస్ జగన్ పోస్ట్ చేశారు.

# జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా తిరుపతి

-మొదటిపేజీ తరువాయి

నాయీ బ్రాహ్మణులు సభ్యులుగా ఉండేలా చట్టం తెచ్చాం. అన్ని గుళ్లలో ఐవీఆర్ఎస్ ద్వారా భక్తుల అభిప్రాయాలు సేకరిస్తున్నాం. క్యూఆర్ కోడ్‌తో ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాం. ఏఐ, సీసీ కెమెరాలు, డ్రోన్ పెట్రోలింగ్ వంటివి చేస్తున్నాం' అని చెప్పారు. ఐటీసీఎక్స్-2025 ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ, సిక్కు, బౌద్ధ, జైన ఆలయాల ట్రస్టులను ఏకం చేస్తోందన్నారు. ఆలయాల ఉత్తమ నిర్వహణ, భద్రత, పారదర్శక ఆర్థిక వ్యవస్థల కోసం కృషి చేస్తోందని చెప్పారు. ఆలయాల యాజమాన్యాలను ఒకే వేదికపైకి తెచ్చి ఆలయాల అభివృద్ధితో పాటు భక్తుల సంక్షేమానికి చర్యలు తీసుకునే లక్ష్యంతో ముందుకు రావడం సంతోషకరమని చెప్పారు. 'వారాణసీలో తొలి సదస్సు నిర్వహించిన ఐటీసీఎక్స్ రెండో సదస్సును సరైన సమయంలో తిరుపతిలో నిర్వహిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 1,500కు పైగా ఆలయాల కమిటీలు కలుస్తుండడం గొప్ప విషయం. వర్చువల్‌గా కూడా ఎంతోమంది ప్రముఖులు పాల్గొంటున్నారు. ప్రత్యక్షంగా 111 మంది వక్తలు పాల్గొని ఆలయాల నిర్వహణపై దిశానిర్దేశం చేస్తుండడం ప్రశంసనీయం. 15 వర్క్‌షాపులతో పాటు 60కి పైగా వివిధ స్టాల్స్ ఏర్పాటు ఆలయాల సక్రమ నిర్వహణకు ఉపకరిస్తాయి' అని చెప్పారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

**ఆలయాల ఎకానమీ రూ.6 లక్షల కోట్లు!**

ఆలయాలన్నీ భారతీయ సంస్కృతి, వారసత్వంతో ముడిపడి ఉన్నాయి. వాటిని అందరం కాపాడుకోవాలి. దేశంలో ఆలయాలు రూ. 6 లక్షల కోట్లతో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించాయి. 1985-86లో నాటి సీఎం ఎన్టీఆర్ తిరుమలలో ప్రారంభించిన అన్నదాన పథకం ట్రస్టుకు ఇప్పుడు రూ.3 వేల కోట్ల కార్పస్ ఫండ్ చేకూరింది. నేను గతంలో టీటీడీ ద్వారా శ్రీవారి ప్రాణదాన ట్రస్టును ప్రారంభించగా.. ప్రస్తుతం దానికి రూ.440 కోట్ల విరాళాలు సమకూరాయి.

అట్టహాసంగా ప్రారంభం.. తిరుపతిలో ఐటీసీఎక్స్-2025 పేరిట అలయ సదస్సు అట్టహాసంగా ప్రారంభమైంది. టెంపుల్ కనెక్ట్ సంస్థ అతిరథ మహారథులు, ఆధ్యాత్మిక గురువులు, ఆలయ ట్రస్టీలు, అధికారులను ఒకచోటకు చేర్చింది. ప్రధాని మోదీ లేఖ ద్వారా తన సందేశాన్ని అందించగా.. ఆర్ఎసఎస్ అధినేత మోహన్ భాగవత్ వర్చువల్‌గా పాల్గొన్నారు. సమావేశంలో ఆధ్యాత్మికవేత్త ఆచార్యగోవింద్ దేవ్ గురూజీ, ఆర్ఎసఎస్ సంయుక్త కార్యదర్శి ముకుంద్, మంత్రి అనగాని సత్యప్రసాద్, మహారాష్ట్ర మంత్రులు ఆశిష్ షెలార్, మేఘన బోర్డిక్కర్, గోవా మంత్రి విశ్వజిత్ రాణే, ఎంపీ ప్రవీణ్ దార్కేర్, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, అంత్యోదయ ప్రతిష్టాన్ చైర్‌పర్సన్ నీతాలాడ్ పాల్గొన్నారు. మంగళవారం విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి మిలింద్ పరాండే, తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై, సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ మాజీ చైర్మన్ సురేశ్ హవారే, గోవా పర్యాటక మంత్రి రోహన్, ఇస్కాన్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ గోవిందాదాస్ తదితరులు పాల్గొంటారు.

**అవినీతిపరులకు ఈ జన్మలోనే శిక్ష**

అవినీతికి పాల్పడితే వచ్చే జన్మలో కాదు.. ఈ జన్మలోనే వేంకటేశ్వరస్వామి శిక్షిస్తాడని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో 27 వేల ఆలయాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. దేశంలోనే అత్యధికంగా రాష్ట్రానికి ఏటా 21 కోట్ల మంది పర్యాటకులు వస్తున్నారన్నారు. ఆలయాల ఉత్తమ నిర్వహణతోనే ఇది సాధ్యమైందని చెప్పారు.

ఆలయాలన్నీ హరిత ఇంధనం వినియోగించాలి. సామాజిక సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలి. టెక్నాలజీ సాయంతో స్వయంసమృద్ధి దిశగా పయనించాలి. - **ముఖ్యమంత్రి చంద్రబాబు**

**తిరుమల భక్తులు అమరావతికీ వస్తారు!**

అమరావతి అన్న పేరుకు అర్థం దేవతల రాజధాని అంటూ అలాంటి అమరావతిని రాష్ట్ర రాజధానిగా నిర్మిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. పవిత్రంగా, ఎంతో పరిశుభ్రంగా, అన్ని అధునాతన సదుపాయాలతో నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఈరోజు చెబుతున్నా.. ఏదో ఒక రోజు తిరుమలకు వచ్చే యాత్రికులు తదుపరి అమరావతినీ చూసేందుకు వచ్చే రోజు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**ఒక్కటిగా ఉంటేనే అందరికీ భద్రత: సావంత్**

దేశంలో సంస్కృతులు, వేషభాషలు వేర్వేరైనా ఆలయాల సంస్కృతి ద్వారానే ప్రజలంతా కలసి ఉంటున్నారని, అందరం ఒక్కటిగా ఉంటేనే భద్రంగా ఉంటామని గోవా సీఎం సావంత్ తన ప్రసంగంలో తెలిపారు. 'దేశంలో తరతరాలుగా రాజులు, చక్రవర్తులందరూ దేవుడిని నమ్మి, ధర్మాన్ని పాటించారు. అందుకే ఇప్పటికీ సనాతన ధర్మం కొనసాగుతోంది' అని చెప్పారు. ఆయన కూడా శ్రీవారిని దర్శించుకున్నారు.

**దేవాలయాలు భారతీయ సామాజిక కేంద్రాలు: మోహన్ భగవత్**

వారాణసీలో జరిగిన తొలి సమావేశం తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆలయాలను ఏకం చేయడంలో టెంపుల్ కనెక్ట్ కృషిని ప్రశంసిస్తూ ఆర్ఎసఎస్ ముఖ్యనేత మోహన్ భగవత్ వర్చువల్ ద్వారా తన సందేశాన్ని పంచుకున్నారు. 'పూర్వకాలంలో దేవాలయాలు భారతీయ సామాజిక కేంద్రాలుగా ఉండేవి. నేడు కూడా వాటి పట్ల అపరిమితమైన విశ్వాసం ఉంది.' అని పేర్కొన్నారు.

# చింతమనేని చిరాకులేల...



**ఏలూరు :** దెందులూరు టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఫైర్ బ్రాండ్ లీడర్. ఎప్పుడూ ఏదో ఒక వివాదంలో ఉంటారు. ఆయన వివాదంలో లేకపోతేనే ఆశ్చర్యపోవాలి. అధికారంలో ఉన్నా లేకపోయినా చింతమనేని రూటే వేరు. తనపై అటెన్షన్ ఉండాలని చింతమనేని ఆకాంక్షిస్తారని భావించాలి. అందుకే తరచూ వివాదాలే రాజకీయంగా ఆయన ఎదుగుదలకు అడ్డంకిగా మారాయన్న కామెంట్స్ సొంత పార్టీ నుంచి వినపడుతున్నాయి. చింతమనేని ప్రభాకర్ సీనియర్ రాజకీయ నాయకుడు. 2019 ఎన్నికల్లో చింతమనే ప్రభాకర్ దెందులూరు నుంచి ఓటమి పాలయ్యారు. ఆయనపై వైసీపీ ప్రభుత్వం అనేక కేసులు నమోదు చేసింది. జైలుకు కూడా వెళ్లి వచ్చారు నేతలకు దిశానిర్దేశం నాడు పార్టీని ఇబ్బందుల్లో... 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత అప్పటి ఎమ్మార్వో వనజాక్షిని బెదిరించిన వైనం చింతమనేని ప్రభాకర్ ను రాజకీయంగా ఇబ్బందులపాలు చేసింది. అంతేకాదు పార్టీ ప్రతిష్టను కూడా దిగజార్చింది. అయినా తగ్గేదేలే అన్నట్లు ఆయన తీరు ఉంటుంది. చింతమనేని ప్రభాకర్ నిత్యం ప్రజల్లో ఉంటారు. అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ కొంత మంచిపేరు తెచ్చుకుంటారు. కానీ ఆ మంచి పేరు వివాదాలతోనే తనకు తానే చెరిపేసుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీని మాత్రమే నమ్ముకున్న చింతమనేని 2019 ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై కూడా హాట్ కామెంట్స్ చేసి ఒకవర్గానికి దూరమయ్యారన్న వ్యాఖ్యలు పార్టీలో ఇప్పటికీ వినిపిస్తున్నాయ. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి సీనియర్ నేతగా ఉన్న ప్పటికీ ఆయనకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా పెద్దగా పదవులు దక్కలేదు. 2009, 2014లో వరసగా దెందులూరు నియోజకవర్గం నుంచి గెలిచిన చింతమనేని ప్రభాకర్ 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అయినా పార్టీ కోసం జెండా వదలలేదు. కార్యకర్తలకు అండగా నిలబడటంలో ముందున్నారు. అనేక కేసులు తనపై నమోదవుతున్నా చింతమనేని ప్రభాకర్ బెదరలేదు. భయపడలేదు. అలాగే అధికార పార్టీకి తలవంచే నైజం కాదు. అదే చింతమనేని ప్రభాకర్ లో ప్లస్ పాయింట్ అని తెలుగు తమ్ముళ్లు అంటారు? తాజాగా మరో వివాదం... తాజాగా మరో వివాదం ఆయన తన నెత్తిమీదకు తెచ్చుకున్నారు. ఒక వివాహ కార్యక్రమానికి హాజరైన చింతమనేని ప్రభాకర్ తనకారుకు అడ్డంగా నిలిపారని స్వయంగా తానే దిగి డ్రైవర్ ను దుర్భాషలాడిన వీడియో సామాజికమాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఆ వాహనం మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరిది కావడంతోనే అసలు సమస్య. దీంతో పార్టీ అధినేత చంద్రబాబును కలసి జరిగిన ఘటనపై ఆయన వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వల్లభనేని వంశీ తర్వాత కొడాలి నాని కూడా జైలుకు వెళతారని వ్యాఖ్యానించారు. ఆ తర్వాత మరికొందరు నేతలు జైలుకు వెళతారన్న చింతమనేని అబ్బయ్య చౌదరి సాఫ్ట్ వేర్ కాదని, హార్డ్ వేర్ అని అన్నారు. మొత్తం మీద మరోసారి చింతమనేని వివాదానికి కేరాఫ్ అడ్రస్ గా మారడంతో పార్టీ నేతలు కూడా కొంత ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా చింతమనేనికి క్లాస్ పీకినట్లు తెలిసింది.

# తొలగించే ఆలోచన లేదు

-మొదటిపేజీ తరువాయి



రేషనలైజేషన్ తర్వాత ఉద్యోగులకు సరైన ప్రమోషన్ విధానాన్ని కూడా సులభతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జీఎస్‌డబ్ల్యుఎస్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని, డైరెక్టర్ శివప్రసాద్ పాల్గొన్నారు. ఉద్యోగులతో జరిగిన చర్చల్లో 39 సంఘాలు పాల్గొన్నాయి. అనంతరం ఎపి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సమాఖ్య అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం గురుస్వామి, కె అనూరాధ మాట్లాడుతూ.. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రతి ఉద్యోగికి మాతృశాఖకు బదిలీ, ప్రమోషన్ చానెల్ ప్రకటించాలన్నారు. గ్రామ, వార్డు ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ జానీపాషా, బత్తుల అంకమరావు మాట్లాడుతూ.. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను జూనియర్ అసిస్టెంట్ కేడర్‌కు మార్పు చేయాలన్నారు. మల్టీపర్పస్ అనే పదాన్ని తొలగించాలని, హేతుబద్ధీకరణ అంశం మీద పూర్తిస్థాయిలో ఎటువంటి చర్యలు తీసుకుంటారనే విషయంపై ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరినట్లు వెల్లడించారు. ఎపి గ్రామ సర్వేయర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మధుబాబు బూరాడ మాట్లాడుతూ.. విలేజ్ సర్వేయర్స్‌కు ప్రమోషన్ ఛానెల్ క్రియేట్ చేస్తూ టెక్నికల్ పే ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ప్రొబేషన్ డిక్లరేషన్ ఎగ్జామ్ పాస్ కాకుండా రూ.15 వేల శాలరీ తీసుకుంటున్నవారికి ప్రభుత్వం వెంటనే ప్రొబేషన్ డిక్లేర్ చేయాలని, రెగ్యులర్ పే స్కేలు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఎపిజెఎసి అమరావతి ఛైర్మన్, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల ఆర్లయ్య, జ్యోతి మాట్లాడుతూ.. హేతుబద్ధీకరణ ప్రక్రియలో ఇచ్చిన జిఓ ఎంఎస్ నెంబరు 1, క్లాజ్ 3ఎలో పేర్కొన్న విధంగా మల్టీపర్పస్ ఫంక్షనరీస్, టెక్నికల్, యాస్పిరేషన్ ఫంక్షనరీస్ ఎవరెవరు ఏ కేటగిరి కిందకు వస్తారో సమాచారం తెలపాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు.

## మహాకుంభమేళాలో మంత్రి లోకేష్ దంపతుల పుణ్యస్నానాలు

-మొదటిపేజీ తరువాయి

పవిత్ర పూజల మధ్య ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో లోకేష్ దంపతులు మమేకమయ్యారు. మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు.. ఇది భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం. నమ్మకం, ఆచారాలు, ఆధ్యాత్మిక జ్ఞానంతో ముడిపడి ఉన్న శక్తిమంతమైన వేడుక. మానవత్వం, ఆధ్యాత్మికత మధ్య సంబంధాన్ని, లోతుగా నాటుకుపోయిన భారతజాతి విలువలను ప్రతిబింబిస్తుంది. పవిత్ర నదుల్లో ఆచరించే స్నానం, దానం, హృదయ పూర్వకమైన భక్తి మోక్ష మార్గాన్ని చూపిస్తాయని కోట్లాదిమంది నమ్మకం. కుంభమేళాలో స్నానాలు, పూజాధికాల అనంతరం లోకేష్ దంపతులు కాశీ విశ్వేశ్వరుని ఆలయాన్ని సందర్శించేందుకు వారణాసి వెళ్లారు.

**ఢిల్లీలో భూకంపానికి ముందు భారీ శబ్ధం.. కారణమదేనా..**

కాగా.. జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఫిబ్రవరి 26న ముగియనుంది. దాదాపు 45 రోజుల పాటు సాగే మహాకుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు తరలివెళ్తున్నారు. కోట్లలో భక్తులు త్రివేణీ సంగమంలో స్నాణాలు ఆచరిస్తున్నారు. జనవరి 13%శ్రీ% మహాకుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి గత శుక్రవారం వరకు త్రివేణి సంగమంలో స్నానమాచరించిన భక్తుల వివరాలను యూపీ ప్రభుత్వం ప్రకటించింది. రికార్డు స్థాయిలో ఏకంగా 50 కోట్ల మంది భక్తులు స్నానమాచరించారని ఇది చరిత్రలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక తీర్థయాత్రగా యూపీ సర్కార్ పేర్కొంది.

## దేవాలయాలు ఆధ్మాత్మిక కేంద్రాలే కాదు... ప్రధాన ఆదాయ వనరులు

-మొదటిపేజీ తరువాయి

చేపడుతున్నామని వివరించారు.

దేవాలయాలు ఆధ్మాత్మిక కేంద్రాలే కాదు... ప్రధాన ఆదాయ వనరులు కూడా అని అభిప్రాయపడ్డారు. దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రస్తుతం కాలంలో అందరూ ఆధ్యాత్మికత వైపు అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. ఎందరో భక్తులు రూ.కోట్లలో విరాళాలు ఇస్తున్నారని వెల్లడించారు. విరాళాలను విద్య, వైద్యం, ఇతర సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని తెలిపారు. ఏపీలోని దేవాలయాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, దేవాలయాల్లో పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. తిరుమలలో 75 శాతం పచ్చదనం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో ఆలయాలది ప్రధాన పాత్ర అని తెలిపారు.

నాడు ఎన్టీఆర్ ఏపీ దేవాలయాల్లో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారని చంద్రబాబు గుర్తుచేశారు. ఇవాళ నిత్యం లక్షల మంది అన్న ప్రసాదం స్వీకరిస్తున్నారని వివరించారు. దేశ విదేశాల్లో వెంకటేశ్వరస్వామి ఆలయాలు పెరుగుతున్నాయని, ఇంకా పెరగాలని ఆకాంక్షించారు. ఏపీలో దేవాలయాల సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

**తిరుపతిలో అంతర్జాతీయ దేవాలయాల సదస్సును ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతిలో అంతర్జాతీయ దేవాలయాల సదస్సును ప్రారంభించారు. ఈ దేవాలయాల మహాకుంభ్ సమావేశం మూడు రోజుల పాటు జరగనుంది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఏపీ సీఎం చంద్రబాబు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, గోవా సీఎం ప్రమోద్ సావంత్, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు హాజరయ్యారు. ఆ భారీ ఆధ్యాత్మిక సదస్సులో ప్రపంచంలోని 58 దేశాల నుంచి వచ్చిన 1,581 ఆలయాలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ సదస్సులో 15 వర్క్ షాప్ లు నిర్వహించనున్నారు. 60 స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఒకరోజు కేరళ గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరుకానున్నారు. ఈ నెల 19న ఏపీ మంత్రి నారా లోకేశ్ హాజరు కానున్నారు. కాగా, ఇవాళ సదస్సు ప్రారంభోత్సవం సందర్భంగా... ముంబయిలో టీటీడీకి స్థలం కేటాయించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్ ను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు కోరారు. ముంబయిలో అమ్మవారి ఆలయం నిర్మాణం, బాంద్రాలో టీటీడీ సమాచార కేంద్రం కోసం స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఫడ్నవీస్ కు వినతి పత్రం అందించారు.

## మార్చిలో జనసేన వర్సెస్ వైసీపీ

**విజయవాడ :** మార్చి సమీపిస్తోంది.. మరో 10 రోజుల వ్యవధి మాత్రమే ఉంది. మార్చి 12న వైసీపీ ఆవిర్భావ దినోత్సవం జరగనుంది. అదే సమయంలో జనసేన ప్లీనరీ సైతం జరగనుంది. దీంతో అంతటా పొలిటికల్ హీట్ ఉంటుంది ఈ నెలలో. ఇప్పుడిప్పుడే వేసవి ప్రారంభమైంది. రాజకీయ వేడి కూడా ఉంది. ఇటువంటి తరుణంలో రెండు పార్టీలకు సంబంధించి కీలక కార్యక్రమాలు మార్చిలోనే ఉండడం విశేషం. దీంతో పోటా పూర్తిగా ప్రకటనలు ఉండనున్నాయి. అదే సమయంలో రాజకీయ విమర్శలు, వ్యూహాలు సైతం కొనసాగనున్నాయి. దీంతో మార్చిలో పొలిటికల్ హైట్ అండ్ సన్ వాతావరణం క్రియేట్ అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. అధికార, విపక్షాలకు సంబంధించి ఒకే రోజు కార్యక్రమాల నిర్వహణ ఉండడంతో తప్పకుండా రాజకీయ అంశాలు, సంచలనాలు ఉండనున్నాయి. జనసేన ప్లీనరీని మార్చి 12 నుంచి మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ నిర్ణయించింది. పిఠాపురంలో ప్లీనరీ నిర్వహిస్తుండడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో ఏర్పాట్లు ఘనంగా చేస్తున్నారు. లక్షలాదిమంది తరలి వస్తారని అంచనా వేస్తున్నారు. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జనసేనకు ఈ ఎన్నికల్లో మంచి విజయం దక్కింది. కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉంది జనసేన. అందుకే ఈ ప్లీనరీ జనసేనకు ప్రత్యేకం. ఇదే వేదికగా జనసేన సంచలన నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. అటు రాజకీయంగా కొన్ని రకాల నిర్ణయాలు ప్రకటించే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.అయితే ఇదివరకు ఎన్నడూ లేని గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది వైయస్సార్ కాంగ్రెస్పార్టీ. 2012 మార్చి 12న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది. పుష్కర కాలం దాటి 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటుంది ఆ పార్టీ. అయితే తొలి ఆరేళ్లు బలమైన ప్రతిపక్షంగా ఉంది వైయస్సార్ కాంగ్రెస్. గత ఐదు సంవత్సరాలుగా అధికారపక్షంగా ఉండేది. అయితే ఈ ఎన్నికల్లో ఘోర పరాజయంతో ఆ పార్టీ పరిస్థితి మారింది. ఇప్పటివరకు ఒక లెక్క.. మొన్నటి ఎన్నికల తర్వాత మరో లెక్క అన్నట్టు ఉంది ఆ పార్టీ పరిస్థితి. చావో రేవో తేల్చుకోవాల్సిన సమయం ఇది. అందుకే అధినేత జగన్మోహన్ రెడ్డి దూకుడుగా అడుగులు వేస్తున్నారు. ఈ ఆవిర్భావ దినోత్సవం నాడు ఆయన కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి.ఉగాది నుంచి ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. అదే సమయంలో పార్టీకి చెందిన కీలక నేతలు రాజీనామాలు ప్రకటిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లతో పాటు తటస్థ నేతలు వైసిపి వైపు వస్తున్నారు. ఈ క్రమంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాడు కీలక నిర్ణయాలు వెల్లడిస్తారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇంకోవైపు కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన సైతం.. ప్లీనరీ వేదికగా సంచలన ప్రకటనలు చేసే పరిస్థితి ఉంది. దీంతో సర్వత్రా దీనిపై ఉత్కంఠ కొనసాగుతోంది. మార్చిలో పొలిటికల్ హీట్ కొనసాగే పరిస్థితి ఉంది. చూడాలి మరి ఎలాంటి పరిణామాలు జరగబోతాయో!

## టెక్నాలజీ సాయంతో గంజాయి పట్టివేత

**నెల్లూరు :** నెల్లూరు గంజాయి రవాణాకు స్టాక్ పాయింట్‌గా మారిందన్న ఆరోపణలు ఇటీవల ఎక్కువయ్యాయి. ఒరిస్సాతోపాటు ఏపీలోని విశాఖ ప్రాంతాల నుంచి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు నిత్యం గంజాయి అక్రమ రవాణా జరుగుతూనే ఉంది. తరచూ హైవేపై పోలీసుల తనిఖీల్లో విలువల కొద్దీ పట్టుబడుతున్న గంజాయి నిల్వలే అందుకు నిదర్శనం. గంజాయి రవాణా స్టార్టింగ్ పాయింట్ నుంచి డెలివరీ పాయింట్ వరకు నేరుగా ఒకేసారి సరఫరా చేయడం సాధ్యం కాదు. ఎందుకంటే నిత్యం వాటిపై నిఘా ఉండడం. విశాఖ నుంచి నేరుగా ఒక్కసారిగా తమిళనాడు లేదా కర్ణాటక లకు తరలించడం సాధ్యం కాకపోవడంతో నెల్లూరును స్టాక్ పాయింట్‌గా ఏర్పాటు చేసుకుని ఇక్కడి నుంచి అనువైన రోజున ఇతర రాష్ట్రాలకు తరలిస్తోంది గంజాయి మాఫియా.ఈ క్రమంలోనే పక్కా సమాచారం పోలీసులకు అందింది.

# పల్లెలకు అభివృద్ధి పండగ తీసుకొచ్చాం





## ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

గుడిపాల మండలంలో రూ.1.44కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలుగుడిపాల స్వర్ణ సాగరం ఫిబ్రవరి 17 రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే పల్లెల్లో అభివృద్ధి పనులు పూర్తిచేశాం పల్లెలకు నిజమైన అభివృద్ధి పండగను తీసుకొచ్చామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. సోమవారం చిత్తూరు నియోజకవర్గం గుడిపాల మండల పరిధిలో 11 గ్రామాల పరిధిలో రూ.1.44 కోట్ల రూపాయలతో చేపట్టిన సిమెంట్ రోడ్లు, గ్రామ సచివాలయ భవనం, ప్రహరీ నిర్మాణాలకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల వైకాపాలనలో గ్రామీణ పాలన, అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఐదేళ్ల కాలంలో ఎక్కడ ఒక సిమెంట్ రోడ్డు వేయలేదని అదే కూటమి ప్రభుత్వం వచ్చిన మొదటి తొమ్మిది నెలల్లోనే గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేశామని, గుడిపాల మండలంలో సుమారు 7 కోట్ల రూపాయలు వ్యయం చేసినట్లు చెప్పారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని.. రాబోయే మూడు నెలల్లో మిగిలిన హామీలు అమలు చేస్తామన్నారు. రైతులకు మంచి జరిగుతుందని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందన్నారు. కూటమి పార్టీలన్నీ ఐక్యమత్యంగా కలిసి ఉండి, ప్రజలతో సమరస్యంగా మెలిగి అభివృద్ధి పనులు చేసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. సోమవారం నాటి కార్యక్రమంలో కొత్తకోట, సీఎం కొత్త ఇండ్లు, గంగనపల్లి,13 గొల్లపల్లి, రాగిమానుపెట్టడ, బంధార్లపల్లి, మరకాలకుప్పం, గట్రాళ్లమిట్ట, మండి కృష్ణాపురం గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, 197రామాపురంలో స్మశాన ప్రహరీ, కుప్పిగానిపల్లిలో గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవాల సందర్భంగా అయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు అపూర్వ స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివరాజ్, తహసిల్దార్ జయంతి, డీఈలు నవీన్ కుమార్, ప్రసాద్ నాయుడు, తెదేపా మండల అధ్యక్షులు సుబ్బా నాయుడు, చిత్తూరు జనసేన ఇన్చార్జ్ ఆరణి కవిత, బాలాజీ నాయుడు, తెదేపా నాయకులు సుమతి, అనిల్, జయలక్ష్మి, హరి, జనసేన అధ్యక్షులు రూప్ కుమార్, భాజపా అధ్యక్షులు రమాదేవి, స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# నల్లపరెడ్డిపల్లి గ్రామస్తులకు 45 సంవత్సరాల భూమి సమస్యను తీర్చిన మండల తహసిల్దార్ సుధాకర్ .



తవణంపల్లె స్వర్ణసాగరం ఫిబ్రవరి 17.

చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం అరగొండ పంచాయతీ పైమాఘం రెవెన్యూ నల్లపరెడ్డి పల్లి గ్రామంలో సుమారు 45 సంవత్సరాలకు మునుపు ప్రభుత్వ%శీ% 1 ఎకరా 18 సెంట్ల భూమిని కొని నల్లపరెడ్డి పల్లి గ్రామంలో కుటుంబానికి ఐదు సెంట్ల చొప్పున భూమిని ఇచ్చి పక్కా గృహాలు నిర్మించి గతంలో ఇవ్వడం జరిగింది. కానీ ఆన్లైన్లో భూమి వేరే వారి పేరు పై ఉండేది, ఈ కారణంగా నలపరెడ్డిపల్లి గ్రామ వాసులకు రిజిస్ట్రేషన్ సమస్య తీవ్రంగా ఉండే విషయాన్ని వార్డు మెంబర్ నాగరాజు, గ్రామస్తులు

పైమాఘం లో జరిగిన రెవిన్యూ సదస్సులో మండల తాసిల్దార్ సుధాకర్, విఆర్వో సురేష్ దృష్టికి తీసుకువెళ్లి అర్జీ సమర్పించడం జరిగింది. వెంటనే స్పందించిన తాసిల్దార్, వీఆర్వోలు త్వరితగతిన పరిష్కరించి గ్రామకంఠం భూమి పత్రాలని గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా నల్లపరెడ్డిపల్లి గ్రామ వాసులు తాసిల్దార్ సుధాకర్, వీఆర్వో సురేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మంత్రి నారా లోకేష్ ను కలిసిన తిరుపతి పార్లమెంటరీ బీసీ నేత మన్నెం



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 17

మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్వెంకటాచలం పర్యటన సందర్భంగా తిరుపతి పార్లమెంటరీ కమిటీ బీసీ నేతమన్నెం జితేంద్ర మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జితేంద్ర మాట్లాడుతూ మంత్రి ఎంతో ఆప్యాయంగా పలకరించడం ఆయన మంచితనానికి నిదర్శనమన్నారు

# పైప్ లైన్ నిర్మాణం ఆపకపోతే ఆందోళన



## పేదూరులో వ్యవసాయ కార్మిక సంఘం సిపిఎం నేతల హెచ్చరిక

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 17

మండలంలోని పేదూరు గ్రామంలో భారత్ పెట్రోలియం కంపెనీ పంట పొలాలను ధ్వంసం చేస్తూ పైప్ లైన్ వేయడం పట్ల జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం సిపిఎం నేతలు సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పైర్లు కోతకొచ్చే సమయంలోకోరిన గడువు ఇవ్వకుండా ఇష్టం వచ్చినట్లు పనులు చేయడం పట్ల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు2013 భూ సేకరణ చట్ట ప్రకారం అందరికీ పరిహారం చెల్లించాలని పైపులైన్ కారణంగా నష్టపోయిన రైతాంగానికి అదనంగా పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు ఈ విషయాన్ని తాము జిల్లా కలెక్టర్ దృష్టికి

తీసుకుపోతామని తెలిపారు పైపులైన్ ఆపని పక్షంలో తాము ఆందోళన ఉధృతం చేస్తామన్నారు ఈ సందర్భంగా నేతలు పైప్ లైన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ నిరసనలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నేతలు మంగళం పుల్లయ్య సిపిఎం నేతలు చంద్ర రాజగోపాల్ శ్రీరాములు ఈపూరు లక్ష్మయ్య మారు బోయిన రాజా పచ్చ మధు కాల్తి రెడ్డి రమణమ్మ సిపిఎం నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

# జక్కుల వీరయ్య బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజీనామా

## పదవికి అన్యాయం చేసే కంటే రాజీనామా చేయటమే మేలు

## రాజీనామాకు గల కారణాలను బయటకు వెల్లడించడం ఇష్టం లేదన్న అడ్వకేట్ వీరయ్య

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 17



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్లు జక్కుల వీరయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తన రాజీనామాను బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు కమిటీకి లేఖ ద్వారా తెలియజేశానన్నారు.తన రాజీనామాకు గల కారణాలను బయటకు చెప్పి అసోసియేషన్ పరువును తగ్గించదల్చుకోలేనని కానీ సమాజానికే దిక్సూచిగా ఉండవలసిన న్యాయవాదులు (కమిటీ) కనీసం లోపాలను,తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించలేని పరిస్థితుల్లో ఉండటం సమాజానికి, అసోసియేషన్ కు మంచిది కాదని కనీసం కమిటీలో మెంబర్లు కూడా కానీ న్యాయవాదులు మొత్తం కార్యకలాపాలు నిర్వహించటం ఇదేమిటని ప్రశ్నిస్తే అధ్యక్షులు చెప్పారని చెప్పటం చివరకు తీర్మానంలో కూడా అధ్యక్షులు లేదా ప్రధాన కార్యదర్శి సంతకం చేయవలసిన చోట వేరే వారితో చేయించడం అంటే కమిటీలో కీలుబొమ్మలుగా ఉండాలని పరోక్షంగా అవమానిస్తుంటే వారితో ప్రత్యక్ష గొడవకు దిగి న్యాయవాద వృత్తిని చిల్లర చేయదలుచుకోలేదు అలాగని మౌనంగా ఉండినా వ్యక్తిత్వాన్ని చంపుకోలేనని తాము ఎన్నికై దాదాపు సంవత్సరం దాటిన కనీసం ఒక్క సమావేశం లేదని మెంబర్షిప్ లేదు, కనీసం న్యాయవాదుల సమస్యలు వినే పరిస్థితి కూడా లేదని ఈ పరిస్థితుల్లో తాను బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గా ఉండి ఆ పదవికి అన్యాయం చేసే కంటే రాజీనామా చేయటమే మంచిదని భావించి రాజీనామా చేస్తున్నానని నేటి వరకు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని జక్కుల వీరయ్య తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రచారం చేస్తున్న పోలవరం ఎమ్మెల్యే



పోలవరం ఫిబ్రవరి 17 స్వర్ణసాగరం

టి. నర్సాపురం మండలంలో మక్కినవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎన్ డి ఏ కూటమీ నాయకులతో కలిసి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఎమ్మెల్సీ ఎన్నికలు సంబంధించి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు విజన్ తో ఎంత చక్కగా అభివృద్ధి చెందుతుందో చూస్తున్నారు అని ప్రభుత్వం వచ్చిన ఆరు నెలలోనే డిస్ సి జాబ్స్ తీసిన ఘనత మన ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వానిదే నని గత ప్రభుత్వం ఉపాధ్యాయులను ఎంత ఇబ్బంది పెట్టిందో చూశారు, కాబట్టి ఇదే మనకు మంచి అవకాశం మన అభ్యర్ధి పెరబత్తుల రాజశేఖర్ , మంచి విలువలతో కూడియున్న వ్యక్తి, వీరిని గెలిపిస్తే మనకు మంచి జరుగుతుంది , కావున భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ అడపా.నాగరాజు , జనసేన నాయకులు కార్యకర్తలు,టిడిపి నాయకులు శ్రీరామ్ మూర్తి , టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేణిగుంట విమానాశ్రయంలో సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

ఐరాల ,ఫిబ్రవరి 17 స్వర్ణసాగరం



తిరుపతి వేదికగా జరుగుతున్న అంతర్జాతీయ దేవాలయాల సదస్సులో పాల్గొనేందుకు విజయవాడ నుండి రేణిగుంట విమానాశ్రయంకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి పూతలపట్టు శాసన సభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఘన స్వాగతం పలికారు. రేణిగుంట విమానాశ్రయం వద్ద నారా చంద్రబాబు నాయుడు కి పుష్పగుచ్ఛం అందించి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ ని ఆప్యాయంగా పలకరించిన సీఎం చంద్రబాబు నాయుడు నియోజకవర్గ అభివృద్ధి పై చర్చించారు.

# డోర్నకల్ లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



## తెలంగాణ మార్గదర్శి జాతిపిత కెసిఆర్

## పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్

స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 17

బారాసా అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలు డోర్నకల్ బిఆర్ఎస్ శ్రేణులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, ఆదేశాలతో పట్టణంలోని స్థానిక గాంధీ కూడలిలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కత్తెరసాల విద్యాసాగర్, మాట్లాడుతూ తెలంగాణ సాధించడంతోపాటు తెలంగాణ రూపురేఖలు మార్చేసిన ఘనత కేసిఆర్కే దక్కింది అన్నారు. తెలంగాణ మార్గదర్శి జాతిపిత కెసిఆర్ అని అభివర్ణించారు. తెలంగాణ ఉన్నంతకాలం ఆయన చేపట్టిన కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ నాయకత్వంలో సంక్షేమ పథకాలు అందని ఇళ్ళు అంటూ ఏది లేదని,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం లో సంక్షేమ పథకాలు అందిన ఇళ్ళు ఉంది అంటే ఆశ్చర్యకరమని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలు నాయక్, సొసైటీ చైర్మన్ బిక్షం రెడ్డి, నాయకులు ఇంజమ్ కృష్ణయ్య,యశోదర్, శరత్, పోటు జనార్దన్, మారబోయిన రాంబద్రం, మియా, సుర మధు, చంటి,గౌస్, మాజీ వార్డు కౌన్సిలర్లు మాజీ సర్పంచులు మాజీ కోఆప్షన్ మెంబర్లు, నాయకులు తదితరులున్నారు

# ప్రాథమిక దశలో క్యాన్సర్ ను గుర్తిస్తే నివారణ సాధ్యం : డాక్టర్ లహారిణి

స్వర్ణ సాగరం -తొట్టంబేడు,



తొట్టంబేడు..ప్రాథమిక దశలో క్యాన్సర్ ను గుర్తిస్తే పూర్తిగా నివారణ సాధ్యమవుతుందని తొట్టంబేడు వైద్యాధికారి డాక్టర్ లహరిణి తెలిపారు. స్విమ్స్ ఆధ్వర్యంలో సోమవారం తొట్టంబేడు పిహెచ్ సి పరిధిలోని ఎంపిడిఓ కార్యాలయం,సాంబయ్యపాళెంలోని సచివాలయంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నా రు.తొట్టంబేడు పిహెచ్ సి పరిధిలో ఫిబ్రవరి 18న శివనాథపాలెం, చిట్టత్తూరు, ఫిబ్రవరి 20న కాంచనపల్లిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తొట్టంబేడు పిహెచ్సి వైద్యాధి కారిణి డాక్టర్ లహరిణి తెలిపారు. ఈకార్యక్రమం లో తొట్టంబేడు ఎంపిడిఓ పి.సురేంద్రనాథ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.సాయిపూజ, డాక్టర్ హరిత, డాక్టర్ పద్మావతి, సర్పంచులు కె.సుబ్ర హ్మణ్యం, సుజాత,ఇంచార్జ్ ఈవోపీఆర్డి అంకయ్య,పంచాయతీ కార్యదర్శి వై.హరిప్రి య,పిహెచ్ ఎన్ సంపూర్ణమ్మ, సూపర్వైజర్ ఎన్.ధనమ్మ, ఎంఎల్ హెచ్ పిలు భారతి,లిఖిత్ కుమార్, ఏఎన్ఎంలు కె.సుధ, ఎం.ఇందిరమ్మ, వైద్య సిబ్బంది,ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# “అన్ని రంగాలలో ‘పేడూరు’ గ్రామానికి సముచిత స్థానం



జాఫర్ సాహెబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 17

అన్ని రంగాలలో పేడూరు గ్రామానికిసముచిత స్థానంలభిస్తుందని జాఫర్ సాహెబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పేడూరు శ్రీ చాముండేశ్వరి ఆలయ ప్రాంగణంలో పాత్రికేయులతో మాట్లాడారు. కూటమిపాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో పేడూరు గ్రామానికి రూ 33 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన రూ 10 లక్షల నిధులతో పనులు పూర్తయినాయని త్వరలో ఎమ్మెల్యే చేత ప్రారంభిస్తామని తెలిపారు స్థానిక శ్రీ చాముండేశ్వరి దేవాలయం రహదారి మార్గంలో రోడ్డు నిర్మాణానికి ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి రూ 10 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు ఎన్నికల సందర్భంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి ఈ ఆలయ రహదారి నిర్మాణానికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. పేడూరు గ్రామంలో పెండింగ్ లో ఉన్న అన్ని పనులను పూర్తి చేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతామని తెలిపారు ఈ సమావేశంలో పేడూరు సొసైటీ అధ్యక్షులు గూడూరు నారాయణ టిడిపి నేతలు సోమిరెడ్డి రేవంత్ రెడ్డి నిమ్మల రమేష్ బిజెపి నేత మొద్దుశ్రీనివాసులు టిడిపి జనసేన కూటమి నాయకులు రైతులు పాల్గొన్నారు

# “పంట పొలాల్లో పైప్ లైన్”తక్షణం ఆపండి

జిల్లా కలెక్టర్ కు భారత్ పెట్రోలియం ఉన్నతాధికారులకు ఫిర్యాదు

పేడూరులో” సోమిరెడ్డి హెచ్చరిక”

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 17

పంట పొలాల్లో భారత్ పెట్రోలియం పైప్ లైన్ పనులు వెంటనే ఆపాలని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కంపెనీ యాజమాన్యానికి హెచ్చరిక చేశారు. సోమవారం మండలంలోని పేడూరు గ్రామంలో రైతులు తమ పంట పొలాల్లో పెట్రోలియం కంపెనీ చేతికొచ్చిన పైర్లను తొక్కిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో ఆయన స్పందించారు ఈ సందర్భంగా కంపెనీ కాంట్రాక్టర్ తో తక్షణం పనులు ఆపాలని సూచించారు ఈ విషయాన్ని తాను జిల్లా కలెక్టర్కు కంపెనీ యాజమాన్యానికి ఫిర్యాదు చేస్తానన్నారురైతులు కోత కోసిన తర్వాత పైప్ లైన్ వేసుకోవడంలో ఎలాంటి ఇబ్బంది లేదన్నారుఎంతో కష్టపడి పంట చేతికి వచ్చే తరుణంలో పెట్రోలియం కంపెనీ పంటలను తొక్కిస్తూ పైప్ లైన్ వేయడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారుఈ విషయమై రైతులతో సంబంధిత కాంట్రాక్టర్ తో ఎమ్మెల్యే మాట్లాడడంతో పైప్ లైన్ ప్రక్రియ తత్కాలికంగా వాయి దా పడింది. ఎమ్మెల్యే సోమిరెడ్డి తో పాటు టిడిపి రాష్ట్ర కార ్యదర్శి బొమ్మి సురేంద్ర మండల పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీని వాసులుజాఫర్ సాహెబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి రేవంత్ రెడ్డి



సొసైటీ అధ్యక్షులు గూడూరు నారాయణ టిడిపి పార్లమెంటరీ నేత మన్నెం జితేంద్ర తూపిలి ఉదయ్ కుమార్ రెడ్డిఎంపీడీవో వెంకటేశ్వర్లుఎం ఏ ఓ శిరీష రాణిపంచాయతీరాజ్ ఇరిగేషన్ అధికారులు రైతులు పాల్గొన్నారు

# పాడి ఆవును శుభ్రపరుచుటకు చెరువులో దిగిన వ్యక్తి నీట మునిగి మృతి.






స్వర్ణసాగరం తవణంపల్లె ఫిబ్రవరి-17

అనుకోని ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని తెల్లగుండ్లపల్లి గ్రామం వద్ద ఉన్న కొండమ్మ నాయుడు చెరువు వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం తెల్లగుండ్లపల్లి గ్రామంలో నివాసం ఉండు ఎం లోకనాథ నాయుడు తండ్రి పెరు రామకృష్ణ నాయుడు వయసు 46 సంవత్సరాలు అను అతను తన సోదరుడు ప్రభాకర్ నాయుడుతో కలిసి అదే గ్రామంలో ఉన్న కొండమ్మ నాయుడు చెరువు వద్దకు తమ పాడియావులను శుభ్రపరుచుటకు ఈరోజు ఉదయం 9 గంటల ప్రాంతంలో తీసుకొని వెళ్ళినాడు. తన ఆవులను శుభ్రపరచు సమయంలో ఒక ఆవు చెరువు మధ్యలోకి వెళ్లడం గమనించి దానిని రక్షించడానికి వెళ్ళి లోకనాథ నాయుడు బురదలో చిక్కుకొని ఊపిరాడక నీట మునిగి మరణించాడు. ఈ విషయం గమనించిన అక్కడే ఉన్న తన సోదరుడు ప్రభాకర్ నాయుడు పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు మరి అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని అప్పటికే మృతి చెందిన లోకనాథ నాయుడు మృతదేహాన్ని వెలికి తీశారు. లోకనాథ నాయుడు భార్య వర కుమారి ఫిర్యాదు మేరకు తవణంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# తల్లి మృతి..తండ్రి జైలు పాలు

ఆదుకోవాలంటూ శాంతిపురం తాసిల్దార్ కు విన్నపం

వెంటనే స్పందించిన తాసిల్దార్ శివయ్య గారు

శాంతిపురం స్వర్ణసాగరం న్యూస్

వివరాల్లోకెళితే మూడు రోజుల క్రితం శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీ మదనపల్లి దళిత మాదిగ వాడలో నివసిస్తున్న నిరుపేదరాలు మంగమ్మ ఆమె భర్త నిద్రిస్తున్న సమయంలో చంపేసిన సంఘటన అందరికీ తెలిసిందే ఈ విషయంగా తల్లి మృతి చెంది, తండ్రి జైలు పాలు కావడంతో ముగ్గురు బిడ్డలు అనాధలు అయ్యారని దళిత నేతలు దేవరాజ్ మాదిగ, బాల చంద్రబాబు వీరి ఆధ్వర్యంలో తాసిల్దార్ గారికి రాతపూర్వకంగా వినతి పత్రం ఇవ్వడంతో స్పందించిన శాంతిపురం తాసిల్దార్ శివయ్యగారు తక్షణమే తన సిబ్బందితో మృతురాల మంగమ్మ ఇంటిని పరిశీలించి వారి బంధువులను జరిగిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు అలాగే ఇద్దరు ఆడపిల్లలు ఒక మగ పిల్లవాడు వారు చదువుకున్న చదువు వారి జీవనశైలి విధానం గురించి ఆరాధిస్తూ బిడ్డలు తన తల్లి చనిపోయిందని కన్నీళ్లు పెట్టుకోవడంతో ఒకసారి గా శాంతిపురం తాసిల్దార్ శివయ్య గారు బాగోద్వానికి గురై కన్నీళ్లు పెట్టుకున్నారు చిన్న పాప తొమ్మిదవ తరగతి పెద్ద పాప పదవ తరగతి చదువుతున్నారు మగ పిల్లవాడు %వీ%ప్రకాష్ పదవ తరగతిలో ఉన్నతమైన మార్కులు సంపాదించి పులివెందుల ట్రిబుల్ ఐటీ లో ఉచిత సీటు సంపాదించి చదువుతున్న విషయాన్ని తెలుసుకుని అవసరమైతే ఆ కుటుంబానికి బిడ్డల చదువుకు తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు అలాగే వివరాలు తెలుసుకుంటున్న సందర్భంలో గ్రామాల్లో బెల్ట్ షాపులు, అలాగే గంజాయి, మత్తు పదార్థాలు విక్రయించడం వల్లే మంగమ్మ హత్యకు గురైందని ప్రాథమికంగా విస్తురపోయే నిజాలు బయటపడ్డాయి ఆగ్రహించిన తాసిల్దార్ శివయ్య గారు అన్నిటి మీద రిపోర్టు తెప్పించుకొని కఠిన చర్యలు తీసుకుంటానని అలాగే ఆ గ్రామంలో అందరి



అధికారులతో కలసి సమావేశాన్ని ఏర్పాటు చేసి కౌన్సెలింగ్ ఇప్పిస్తానని తెలిపారు పూర్తి వివరాలు సీఎం రిలీఫ్ ఫండ్ కు జిల్లా కలెక్టర్ గారికి నివేదిక అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శివయ్య గారు, విలేజ్ రెవిన్యూ ఆఫీసర్, CDPO అధికారిని, మహిళా పోలీస్ మరియు వారి కుటుంబ సభ్యులు దళిత నేతలు దేవరాజు మాదిగ, బాల చంద్రబాబు పాల్గొన్నారు

# వృద్ధాశ్రమానికి భూ దానం..



మెంటా నరసింహారావు దంపతుల విరాళం..

స్వర్ణ సాగరం సూళ్లూరుపేట ఫిబ్రవరి 17 :

నేటి సమాజంలో కుమారులకు కన్న తల్లిదండ్రులను చూడాలంటే కష్టమైన రోజులు. అలాంటి సమయంలో నేనున్నానంటూ వృద్ధులను హక్కున చేర్చుకొని పెద్ద కొడుకుగా వ్యవహరిస్తున్నాడు పట్నంలో మస్తాన్ బాబు.సూళ్లూరుపేట పురపాలక పరిధిలోని మన్నేముత్తేరి గ్రామంలో సాయి సేవ వృద్ధాశ్రమం వ్యవస్థాపకు పట్నం మస్తాన్ బాబు ఆధ్వర్యంలో సోమవారం ఆశ్రమానికి భూమి దాన కార్యక్రమం ఘనంగా చేశారు.పట్టణంలోని తిరుమల స్టోర్స్ అధినేత మెంటా నరసింహారావు,లక్ష్మీకుమారి దంపతులు ఆశ్రమానికి 24 అంకణముల స్థలం విరాళంగా పట్నం మస్తాన్ బాబుకు అందజేశారు.వారిని చూసి మరికొందరు వృద్ధాశ్రమానికి నగదు,సిమెంట్ బస్తాలు వివిధ రూపాలలో మస్తాన్ కు అందించారు.ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ విరాళంగా అందజేసి సహకరించిన వారికి కృతజ్ఞత తెలిపారు.ఈ కార్యక్రమంలో చిట్టేటి పెరుమాళ్,జెట్టి వేణు యాదవ్,అయితా శ్రీధర్,చిలక యుగంధర్,మహిళలు కాకుమాని సావిత్రి,ముంగర అమరావతి,సుంకర ప్రతిమ,విరాళా దాతలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన, ప్రత్యేక పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంఎల్ఏ మురళీమోహన్, ఈవో పెంచల కిషోర్

కాణిపాకం ,ఫిబ్రవరి 17 స్వర్ణ సాగరం

కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం అనుబంధంగా ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయ పునర్నిర్మాణానికి సోమవారం ఉదయం శాస్త్రోక్తంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. కాణిపాకం శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయ పునఃనిర్మాణం కార్యక్రమంలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ , కాణిపాకం దేవస్థానం ఈవో పెంచుల కిషోర్ పాల్గొన్నారు. సోమవారం వేకువజామున వేదపండితుల వేద మంత్రోచ్చారణ నడుమ ఉదయం 5 నుండి 6 గంటల మధ్య శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమాన్ని సాంప్రదాయ బద్దంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ ఆలయ పునర్నిర్మాణానికి అమెరికాకు చెందిన భక్తుడు అనిల్ కుమార్ దాతగా వ్యవహరిస్తున్నారు. దాదాపు 1.10 కోట్లు, కోటి పది లక్షల రూపాయలు వ్యయంతో ఆలయ నిర్మాణ పనులను చేపట్టారు. ఆలయ శంకుస్థాపన అనంతరం అక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజాది కార్యక్రమాల్లో ఎంఎల్ఏ పాల్గోని, విఘ్న వినాయకుడిని దర్శించి ఆశీస్సులు అందుకున్నారు. దర్శనంతరం ఆయనకు ఆశీర్వాద మండ పంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ ఈవో పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం దేవస్థానం ఈవో పెంచల కిషోర్, ఆలయ మాజీ చైర్మన్ మనీ నాయుడు, కాణిపాకం సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, ఉభయ దారులు, ఆలయ అర్చకులు, వేద పండితులు మరియు ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గోన్నారు.

# నాగలాపురంలో 210 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

నాగలాపురం -స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 17:



నాగలాపురం పట్టణంలోని తూర్పు దళితవాడలో దాదాపు 210 బస్తాల రేషన్ బియ్యాన్ని ఎస్.బి ప్రత్యేక పోలీసు బృందం సోమవారం తెల్లవారుజామున స్వాధీనం చేసుకున్నారు.జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఎస్బి పోలీస్ బృందం అక్రమ రేషన్ బియ్యం తరలింపుపై ప్రత్యేకంగా నిఘా ఉంచారు. ఈ నేపథ్యంలో సోమవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో నాగలాపురం తూర్పు కాలనీలో బియ్యం లోడ్తో ఉన్న టి.యన్. 31 డబ్ల్యుసి 5682 లారీని పట్టుకున్నారు. లోడుతున్న బస్తాలు లారీని స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు.దాదాపు పది టన్నులు రేషన్ బియ్యం ఉండొచ్చని అంచనా వేస్తున్నారు.

# మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే కోనేటి.ఆదిమూలంకు ఆహ్వానం



నాగలాపురం -స్వర్ణ సాగరం,ఫిబ్రవరి 17:

నాగలాపురం మండలం సురుటుపల్లిలో వెలసి ఉన్న శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయంలో జరుగు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సత్యవేడు నియోజకవర్గం శాసన సభ్యుడు కోనేటి.ఆదిమూలం కు ఆహ్వానం పలికారు.ఈ ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి.మొత్తం 11 రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో నిత్యం పలు రకాల వాహన సేవలు నిర్వహిస్తారు.ఈ క్రమంలో ఆలయ ఈఓ లత,ప్రధాన అర్చకులు కార్తికేయ గురుక్కల్ సోమవారం పిచ్చాటూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యే ను ఆశీర్వదించి, బ్రహ్మోత్సవాలకు సాదరంగా ఆహ్వానించారు.ఎమ్మెల్యేగా గత ఆరేళ్ళు ఆ పరమేశ్వరునికి సేవచేసే మహద్భాగ్యం కలగడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డీ.ఇలంగోవన్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాథమిక దశలో క్యాన్సర్ నివారణ సాధ్యం



స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

ప్రాథమిక దశలో క్యాన్సర్ ను గుర్తిస్తే పూర్తిగా నివారణ సాధ్యమవుతుందని తొట్టంబేడు వైద్యాధికారిణి డాక్టర్ లహరిణి తెలిపారు. స్విమ్స్ ఆధ్వర్యంలో సోమవారం తొట్టంబేడు పిహెచ్ సి పరిధిలోని ఎంపిడిఓ కార్యాలయం, సాంబయ్యపాళెంలోని సచివాలయంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.మహిళల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్, పురుషుల్లో నోటి క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తామని చెప్పారు.

# కూటమి పాలనపై..!పేటలో కాంగ్రెస్ దండయాత్ర





ఆర్&బి వసతి గృహంలో కాంగ్రెస్ నాయకుల సమావేశం..

టిడిపి,వైసిపి నుంచి కాంగ్రెస్ లోకి వలస.

స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట ఫిబ్రవరి 17 :

దేశంలో బిజెపి ప్రభుత్వం,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచడంలో పూర్తిగా విఫలంచెందిందని పేట కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు.తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని ఆర్%బి వసతి గృహంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ మావుడూరు వెంకటాచలపతి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా జిల్లా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు పాల్గొన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం సూపర్ 6 పథకాలతో ప్రజలను మభ్యపెట్టి నేటికీ ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు పూర్తయిన ప్రజలకు ఇచ్చిన హామీలను చేరవేయడంలో పూ ర్తిగా విఫలం చెందిందని మండిపడ్డారు,ప్రజలకు పథకాలు అందేవరకు పోరాటాలు కొనసాగిస్తామని ప్రభుత్వానికి సంకేతం చేరవేస్తూ, దేశంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచడంలో ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు.ప్రజా సమస్యలపై పోరాడాల్సిన వైసిపి పార్టీ ప్రజల కష్టాలను విమర్శిస్తూ.ప్రజల కోసం పోరాడే వైయస్ షర్మిల రెడ్డి పై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.రాష్ట్రంలో అనేక ప్రజా సమస్యలపై వైయస్ షర్మిల రెడ్డి పోరాటాలు చేపట్టడంలో ముందున్నారు.వైఎస్ షర్మిల ఆదేశాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో పోరాటాలు,ఉద్యమాలను చేస్తూ మొద్దు నిద్రపోతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కళ్ళు తెరిపించేల పోరాటాలు కొనసాగిస్తున్నారని వెల్లడించారు.కూటమి ప్రభుత్వం పాలనలోకి వచ్చాక నియోజకవర్గంలో ఇసుక,గ్రావెల్,మట్టి,మాఫియాలకు అధికారుల ప్రోత్సాహం లభిస్తుందని ధ్వజమెత్తారు.తమ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అక్రమ మాఫియాలపై కొరడా జులిపిస్తామని ఎన్నికల్లో మాటలకు మాత్రమే పరిమితమైందని తెలిపారు.వైసీపీ,టీడీపీ సొంత పార్టీలలోని నేతలు కార్యకర్తలను అవమానం పరచడంతో పలువురు కార్యకర్తలు పార్టీను వీడి చేరనున్నట్లు తెలిపారు,వారిని కాంగ్రెస్ పార్టీలోకి సాధనంగా ఆహ్వానిస్తూ జనరల్ సెక్రెటరీ కలిందర్ చేతుల మీదుగా వారికి కండువాను కప్పి ఆహ్వానించారు.ఈ సమావేశంలో,వైస్ ప్రెసిడెంట్ దేవదానం,ఓబీసీ చైర్మన్ పొట్టింగి భాస్కర్ యాదవ్,కార్యదర్శి కత్తి వెంకటేష్,వైస్ ప్రెసిడెంట్ దేవదానం,టౌన్ ప్రెసిడెంట్ సునీల్ రెడ్డి,తడ ప్రెసిడెంట్ శివ,మురళి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు పలువురి స్వాగతం







స్వర్ణసాగరం-శ్రీకాళహస్తి

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్థానిక రేణిగుంట విమానాశ్రయంలో పలువురు ఘన స్వాగతం పలికారు. తిరుపతి పర్యటన నిమిత్తం చంద్రబాబు సోమవారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకోగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి కోటా వినుత పుష్ప గుచ్చాలు అందజేసి సాదర స్వాగతం పలికారు.

# నష్టపరిహారం చెల్లించకుండా రైల్వే లైన్ నిర్మాణంకు పూనుకోవడం ఏమిటి

బాధితులకు తక్షణం నష్టపరిహారం చెల్లించాలి

కనిగిరి ప్రతినిధి, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 17.

నడకుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణంలో కనిగిరి మండలం పేరంగుడిపల్లి బాధితులు ఏడుగురికి నష్టపరిహారం చెల్లించకుండా రైల్వే లైన్ నిర్మాణంకు పూనుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, బాధితులైన గృహస్థులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని నేడు బాధితులతో కనిగిరి ఆర్డీవోను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. సిపిఎం జిల్లా నాయకులు పివి శేషయ్య మాట్లాడుతూ ప్రస్తుత రైల్వే లైన్ బాధితులకు ప్రభుత్వం 1999 మరియు 2014లో ఇంటి పట్టాలు మంజూరు చేయడం జరిగిందని, ఇద్దరు యిండ్లా సరస్వతి, అంబటి వెంకటయ్య ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఇంటి నిర్మాణం చేసుకున్నారని, మిగిలిన ఐదుగురు అంబటి వెంకటేశ్వర్లు, అంబటి నాగరాజు, యిండ్ల శ్రీహరి, ఇండ్ల శ్రీనివాసులు, ఇండ్ల మాలకొండయ్య సొంత నిధులతో ఇల్లు నిర్మించుకోవడం జరిగిందన్నారు. ఏడుగురు బాధితులు ఇంటి పన్నును చెల్లిస్తూ, గృహాలకు కరెంటును వినియోగించుకొని నెలవారి బిల్లులు చెల్లిస్తున్నారు. రైల్వే లైన్ నిర్మాణం పనులు ప్రారంభించిన నాటినుండి బాధితులు 2011, 2018, 2024 లో మొత్తం17 సార్లు కలెక్టర్ మరియు ఆర్డీవో లను కలిసి అర్జీలు అందజేసి పరిహారాన్ని కోరడం జరిగిందన్నారు. రైల్వే నిర్మాణ పనులలో పురోగతిని చూసేందుకు 25.9.2024న పేరంగుడిపల్లి గ్రామానికి కలెక్టర్ స్వయంగా రావడం జరిగింది.ఈ సందర్భంగా రైల్వే లైన్ బాధితులు తమకు నష్టపరిహారం అందని విషయాన్ని తెలియజేస్తూ, సత్వరమే పరిహారం అందించేందుకు తోడ్పడమని కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చి కోరడం కూడా జరిగింది. అయినప్పటికీ పరిహారము చెల్లింపులకు సంబంధించి జాప్యం జరుగుతూనే ఉంది. బాధితులు అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అధికారులు మాత్రం ప్రస్తుతం ఉన్న యిండ్లకు ప్రత్యామ్నాయంగా ఇళ్లపట్టాలిస్తామని, ప్రభుత్వం చేత పక్కా గృహాలు మంజూరు చేయిస్తాము కనుక ఇండ్ల నిర్మాణం మీరే చేసుకోవాలని వాదనలు వినిపిస్తున్నారు. ప్రభుత్వం పక్కా గృహాలకు మంజూరు చేసిన నిధులతో నిరుపేదలు గృహ నిర్మాణం పూర్తి చేసుకోవడం ఎలా సాధ్యమని బాధితులు ప్రశ్నించారు.అన్ని ప్రాంతాల్లో పొలాలకి, భూమి లోని చెట్లకు, బోర్లకు పరిహారం ఇచ్చిన ప్రభుత్వం, 25 ఏళ్లుగా నివాసం ఉంటున్న వారి గృహాలకు పరిహారం చెల్లించకపోవడం ఏమిటని, ఇది ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం కాదా అని సిపిఎం జిల్లా నాయకులు పివి శేషయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు ఆర్డీవోను, కనిగిరి ఎమ్మార్వో గారిని ప్రశ్నించడం జరిగింది. ఇప్పుడు బాధితుల ఇండ్ల వరకు రైల్వే లైన్ కట్టకు సంబంధించినటువంటి నిర్మాణం చేపట్టి, మీరు తక్షణం యిళ్లు ఖాళీ చేయాల్సిందే, పరిహారంతో మాకు సంబంధం లేదంటూ రైల్వే కాంట్రాక్టర్ కు సంబంధించిన మనుషులు తీవ్ర వత్తిళ్ళకు, బెదిరింపులకు పూనుకున్నారు. ఉన్నఫలంగా యిండ్లు ఖాళీ చేయాలని, లేనిచో మీ ఇళ్లను మేమే నేలమట్టం చేస్తామని చెబుతున్నారు. 25 ఏళ్లుగా నివాసం ఉంటున్నవారిని, హక్కుదారులను ఉన్నఫలంగా ఖాళీ చేయమని దబాయించడం ఏమిటి? ఖాళీ చేసిన బాధితులులు ఎక్కడికి వెళ్లాలి. ఎక్కడ నివాసం ఉండాలి . కనీసం మానవతా విలువలను వదిలేసి బాధితులను నిర్లక్ష్యానికి గురి చేయడం ఏమిటి అని బాధితులు సూటిగా ప్రశ్నించారు. దీనితో ఆర్డీవో మరియు ఎంఆర్ఓ గారు రైల్వే లైన్ ప్రాంతంలో ఉన్న మీ నివాస గృహాలకు వచ్చి, స్వయంగా పరిశీలన చేసి సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. సమస్య తక్షణ పరిష్కారానికి జిల్లా కలెక్టర్, సత్వరమే చర్యలు తీసుకోవాలని పివి శేషయ్య, బడుగు వెంకటేశ్వర్లు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బాధితులతో పాటు జడ్పిటిసి ఎం కస్తూరి రెడ్డి, గ్రామ సర్పంచ్ ఇండ్ల సుజాత, ఇండ్ల మాలకొండ రాయుడు, ఇండ్ల వెంకటేశ్వర్లు, వెలుగు వెంకటేశ్వర్లు, ఇండ్ల ఓంకార్, ఇండ్ల వీరనారాయణ, సిహెచ్ నారాయణ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



# హామీలు నెరవేర్చకుంటే తప్పదు ఉద్యమం... అంగన్వాడీలు



స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చకుంటే మరో చారిత్రాత్మక ఉద్యమం చేస్తామని సిఐటియు నాయకులు అన్నారు. అంగన్వాడీలను విస్మరించిన జగన్ ప్రభుత్వానికి గత ఎన్నికల్లో ఏ గతి పట్టిందో..! కూటమి ప్రభుత్వానికి సైతం అపరిస్థితి ఎదురవ్వడం ఖాయమని హెచ్చరించారు. అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్ల సాధనే లక్ష్యంగా స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సోమవారం సిఐటియు అనుబంధ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలన ఓడ మల్లన్న సామెతను గుర్తు చేస్తోందని విమర్శించారు. అంగన్వాడీల హామీలపై నీళ్లొదిలిన జగన్ కు వ్యతిరేకంగా అంగన్వాడీలు 42 రోజులపాటు చారిత్రక ఉద్యమం చేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం సైతం అంగన్వాడీలకిచ్చిన హామీలను తుంగలో తొక్కి కాలయాపన చేస్తోందంటూ మండిపడ్డారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. త్వరలో జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీల వేతనాలు పెరుగుదల గురించి ఇతర సమస్యల గురించి చర్చించాలన్నారు. 11 రకాల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేకుంటే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, రేవతి, మళ్ళీశ్వరి, మాధవి, నాగరాజమ్మ, రాజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సమస్యకు ఖచ్చితమైన పరిష్కారం

స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రతి రెవెన్యూ సమస్యకు ఖచ్చితమైన పరిష్కారం లభిస్తుందని తొట్టంబేడు తహశీల్దార్ మధుసూదన్ రావు తెలిపారు. తొట్టంబేడు తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు అర్జీదారులు తమ సమస్యలను తహశీల్దారు ఎదుట విన్నవించారు. పలు సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపించారు. ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## స్వచ్ఛ పాఠశాలలు బాలల ఆరోగ్యానికి నిలయాలు



చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 17:

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని దేవాంగనగర్ ప్రభుత్వ ఉర్దూ పాఠశాల లో కనిగిరి పురపాలక సంఘం, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆవరణంలో, చుట్టు పక్కల ప్రాంతంలో శుభ్రం చేసి పిచ్చి చెట్లు తొలిగించారు. పాఠశాలలో పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ స్వచ్ఛ పాఠశాలు బాలల ఆరోగ్యానికి నిలయాలు అని అన్నారు. పరిసరాల పరిశుభ్రత మన ఆరోగ్యానికి భద్రత అని విద్యార్థి దశనుండే పరిసరాల పరిశుభ్రత పై అవగాహన పెంచుకోవడం వలన భవిష్యత్తులో మంచి వాతావరణంలో జీవిస్తారని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు పరిసరాల పరిశుభ్రత,చేతులు కడుక్కోవడం, మంచి నీరు పొదుపుగా వాడడం, నీటి వినియోగం, భోజనానికి ముందు, తర్వాత చేతుల శుభ్రత పై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలకు నీటి సౌకర్యం అడుగగా వెంటనే స్పందించిన చైర్మన్ సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తెలియపరచి వెంటనే నీటి సౌకర్యం కల్పిస్తామని తెలియజేసారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దీవెన, ఉపాధ్యాయులు ఆదిలక్ష్మి, షహనాజ్, శానిటరీ సెక్రెటర్ కాశిరాజు, ఎనిమినిటీ సెక్రెటర్ షంషీర్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవకుమార్, విద్యార్థులు, స్వచ్ఛత అంబాసిడర్ లు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి కమిషనర్ ఎన్.మౌర్య ను అభినందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్



తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్యను ఎక్స్ వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, మంత్రి నారా లోకేష్ గారు అభినందించారు. నగరంలోని స్కావెంజర్స్ కాలనీలో అపరిశుభ్ర పరిస్థితులను చూసి చలించిపోయిన కమిషనర్ మౌర్య చొరవ తీసుకుని కాలనీని రంగులతో, గోడలపై చిత్రకథలతో తీర్చిదిద్దారు. అలాగే వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా అడుగులు వేశారు. ఈ విషయాలను తెలుసుకున్న ఆమెను ముఖ్యమంత్రి, మంత్రి అభినందించారు. పరిసరాలకు కొత్త అందాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. స్మార్ట్ సిటీ-స్వచ్ఛ సర్వేక్షణ్ ద్వారా ఈ అద్భుతమైన మార్పు సాధ్యమైందని ముఖ్యమంత్రి, మంత్రి తెలిపారు. తిరుపతి నగరాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నట్లు తెలిసింది.

# మున్సిపల్ కార్మికుల వేతనాల చెల్లింపులు, నిర్వహణ మున్సిపల్ శాఖకే పూర్తి బాధ్యతలు అప్పగించాలి

## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సయ్యద్ యాసిన్ డిమాండ్

కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 17.

కూటమి ప్రభుత్వం అప్కాస్ రద్దు పరుస్తూ మున్సిపల్ శాఖనే ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగ కార్మికుల బాధ్యత ఉంటుందని స్పష్టంగా ప్రభుత్వం ప్రకటించాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సయ్యద్ యాసిన్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నా మునిసిపల్ నాయకుడు నాసర్ వలి అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆప్కాస్ రద్దు పరుస్తూ మున్సిపల్ శాఖనే ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగ కార్మికుల బాధ్యత ఉంటుందని చెప్పినప్పటికీ స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో అయితే వీటిని ప్రవేట్ వ్యక్తులకు అంటే బడా కంపెనీలకు వారి ఏజెన్సీలకు అప్పజెబుదామనే మంత్రి వర్గ సభ్యుల అభిప్రాయాలు పత్రికల్లో ప్రకటించడం పై ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నదన్నారు. ఫిబ్రవరి 24 నుంచి మార్చి 10 వరకు జరగనున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం దృష్టికి కార్మికుల సమస్యలు తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి పోరాటాలు చేయడానికి కార్మికుల సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అవుట్సోర్సింగ్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇంజనీరింగ్ కార్మికుల వేతనాల పెంపుకై గత సమ్మెలో నాటి ప్రభుత్వంతో అంగీకారమైన అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంచివ్వాన్నారు. పట్టణ జనాభా ప్రాతిపదికన కార్మికులను పెంచి ఇంజనీరింగ్ ఒప్పంద సిబ్బందికి సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మునిసిపల్ కమీషనర్ డానియల్ జోసేఫ్ కు అందచేశారు.




ఈ కార్యాక్రమంలో ఎఐటియుసి నాయకులు ఖాసింవలి, చియాద్రి, అశోక్, ఆలూరి కోటయ్య, గంగవరపు కిరణ్, చింతగుంట్ల శేఖర్, శేషయ్య, సామేలు, మస్తాన్, మధు, ఐజక్, రత్తయ్య, సయ్యద్ తాజుద్దీన్, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు ఎన్నికల హామీలు అమలు చేయాలి

## అంగన్వాడి ప్రాజెక్టు యూనియన్ ( సిఐటియు) అధ్యక్ష కార్యదర్శలు యాక్కంటి రాధమ్మ, ముక్కు మహాలక్ష్మమ్మ డిమాండ్

వెలిగండ్ల ప్రతినిధి, స్వర్ణ సాగర్, ఫిబ్రవరి 17.

అంగనవాడి వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అప్పట్లో ఇచ్చిన హామీ మేరకు ఆంధ్రప్రదేశ్లో పనిచేస్తున్న అంగనవాడి వర్కర్స్ ను అండ్ హెల్పర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా అంగనవాడి ప్రాజెక్టు కార్యాలయము నందు ధర్నాలు చేపట్టగా దానిలో భాగంగా వెలిగండ్ల అంగన్వాడి ప్రాజెక్టు కార్యాలయం నందు మూడు మండలాల అంగనవాడి వర్కర్స్ ధర్నా చేయటం జరిగింది. ఈ ధర్నాని ఉద్దేశించి యూనియన్ అధ్యక్షులు య క్కంటి రాధమ్మ మాట్లాడుతూ ఈనెల 24 నుంచి జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో అంగనవాడి డిమాండ్స్ అమలు చేయాలని వారన్నారు. ఈ డిమాండ్ లో భాగంగా కనీస వేతనం నెలకు 26000 ఇస్తే మా యొక్క జీవన ప్రమాణాలు






బాగుపడతాయని,. దానితోపాటు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, గ్యాస్ ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ గా మార్చాలని, మెనూ చార్జీలను పెంచాలని, గ్రా ద్యూటీ అమలు చేయాలని, వేసవి సెలవులు మంజూరు చేయాలని, మట్టి ఖర్చులు క్రింద ఇచ్చిన జీవోను ఉపసంహరించుకోవాలని పై డిమాండ్స్ నెరవేరకపోతే చలో అసెంబ్లీ లేక చలో ఢిల్లి కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరిక చేశారు. అనంతరం డిమాండ్ తో కూడిన వినతి పత్రం తాసిల్దార్ ఎం సువర్ణ మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్ దేవ కృపావరం కు ఇవ్వటంజరిగినది. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ముక్కు మహాలక్ష్మమ్మ, సెక్టార్ లీడర్స్ రఫియా, పద్మ , స లోమి, పెద్దక్క, తిరుపతమ్మ, వెంకట శ్రీలక్ష్మి, వెంకట లక్ష్మమ్మ , హైమావతి ఉశా నమ్మ, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ కింద పడి మహిళా కూలీ మృతి

మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 17



మడకశిర మండలంలో సోమవారం విషాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మడకశిర నుండి రోళ్ల వెళ్లే జాతీయ రహదారిపై సోమవారం మధ్యాహ్నం ఇసుక ట్రాక్టర్ కిందపడి మహిళ కూలి కొల్లమ్మ 45 సం అక్కడికక్కడే చనిపోవడం జరిగినది. మృతి చెందిన కొల్లమ్మ అదే ట్రాక్టర్ కు మహిళా కూలిగా వెళుతుండదని ఇసుకను ట్రాక్టర్లో నింపుకొని ప్రయాణిస్తున్నప్పుడు ప్రమాదవశాత్తు జారీ కిందపడి అదే ఇసుక ట్రాక్టర్ ట్రాలీ కిందపడి నలిగి చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చెపట్టారు.

# రైతులందరూ 24 వ తేది లోపు రైతు కేంద్రంలో ఫార్మర్ రిజిస్టర్ చేసుకోవాలి

సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 17.



రైతులందరూ ఈనెల 24 వ తేదీ లోపు రైతు సేవా కేంద్రంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ తెలిపారు. ఈరోజు చంద్రశేఖరపురం మండలంలోని పెద్ద గోగులపల్లి, దర్శగుంట పేట, ఆర్కే పల్లి చింతపూడి రైతు సేవా కేంద్రాలలో జరుగుతున్నటువంటి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఫార్మర్ రిజిస్ట్రీ అనేది భూమి కలిగిన ప్రతీ రైతుకు ఆధార్ తరహాలో ఒక ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను, సులభతరం మరియు పారదర్శకంగా మరింత అందుబాటులోనికి తీసుకురావడం ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ గుర్తింపు సంఖ్య ఉన్న రైతులకు మాత్రమే పెట్టుబడి సాయం కింద ఇచ్చేటటువంటి పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంట నష్టపరిహారము, పంటల బీమా, పంట రుణాలు, వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ వర్తిస్తాయని తెలిపారు రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్టరీ పోర్టల్ నందు రైతు వివరాలు నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడిన 11అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య వస్తుందని తెలిపారు. కావున రైతులు ఆధార్ నెంబరు, ఆధారు నెంబర్ కు లింక్ అయినటువంటి ఫోను నెంబరు మరియు పట్టాదారు పాస్ పుస్తకం లేదా 1 బి తీసుకొని మీకు దగ్గరలో గల రైతు సేవా కేంద్రం దగ్గరకు వెళ్ళినట్లయితే ఫార్మర్ రిజిస్టరీ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. కావున రైతులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పావలి. శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పి.అనూష, ఎ. వెంకటేశ్వర్లు, రవికుమార్, రవి రాజశేఖర్ మరియు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

# శ్రీ నారాయణ స్వామి దేవస్థానం ఆదాయం రూ.1,25,512



సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 17:

సి యస్ పురం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో వెలసిన ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణస్వామి దేవస్థానము ఆదివారం ఆదాయం రూ 1,25,512 లు వచ్చినట్లు శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు తెలిపారు. పూజా టిక్కెట్లు అమ్మకం ద్వారా ఆదాయం రూ 52,190లు, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ.22,410లు, అన్నదానం విరాళముల ద్వారా ఆదాయం రూ. 34,364 లు, పంచామృత అభిషేకం విరాళముల ద్వారా ఆదాయము రూ.16,548 లు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మాన్నేపల్లి నాగమణి




పామూరు, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 17.

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ మాన్నేపల్లి నాగమణి, ఏపీ స్టేట్ చైర్మన్ పొద్దుటూరి బాజీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై ఎస్పీ దామోదర్ తో చర్చించామని తెలిపారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ కి పోలీస్ డిపార్ట్మెంట్ తరపున అండగా ఉంటామని ఎస్పీ దామోదర్ తెలిపారని చెప్పారు.

ప్రకాశం
ఒంగోలు గుంటూరు శ్రీసత్యసాయి
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9966555303

# అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఎల్ ఆధ్వర్యంలో ధర్నా

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 17:



అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యల పరిష్కారానికై రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ధర్మవరం ఐసిడిఎస్ ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు సిఐటియు మండల కో కన్వీనర్ అయూబ్ ఖాన్. సిఐటియు సీనియర్ నాయకులు యస్ హెచ్ బాషా హైదర్ వలీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సరస్వతి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ అనేక రకాల హామీలు ఇచ్చి వాటిని కనీసం అమలు చేసే పరిస్థితుల్లో లేనందున ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా సమస్యలు పరిష్కారానికై ఆందోళన నిర్వహించడం జరిగినదని, ముఖ్యంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమానం ఇవ్వాలని, గ్రాడ్యుటీ అమలు చేయాలని, కార్మికులు చనిపోయిన తర్వాత మట్టి ఖర్చులు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, రిటైర్డ్ అయిన తర్వాత పెన్షన్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా పేరుకు మాత్రం ప్రభుత్వ ఉద్యోగులుగా చెప్పుతూ వేతనం మాత్రం కనీస వేతనం అమలు చేయకపోగా గ్యాస్ సబ్సిడీలు గాని పిల్లలకు స్కాలర్షిప్పు గాని ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు కాకుండా కార్మికుల అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అదేవిధంగా మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా చేయాలని ,అవకాశం ఉన్న ఆయాలకు వర్కర్లుగా ప్రమోషన్ ఇవ్వాలని, పట్టణాలలో బాడుగకు ఉన్న అంగన్వాడి సెంటర్లకు బాడుగలు పెంచాలని ఇటువంటి ప్రధానమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు పోతక్క దీనా విజయలక్ష్మి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# భైరవకోనలో మహాశివరాత్రి ఏర్పాట్లు పరిశీలన




సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 17.

సి యస్ పురం మండలంలోని ప్రముఖ పర్యాటక శైవ క్షేత్రమైన భైరవకోన లో మహాశివరాత్రి పండుగ ఏర్పాట్లను ముప్పాళ్ళ శ్యాంసుందర్ రాజు ఈవో వంశీకృష్ణారెడ్డి లు పరిశీలించారు. మహాశివరాత్రి పర్వదినం నాడు భైరవకోనకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కట్టుదిట్ట మైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జలపాతం వద్ద అన్నదానాలు నిర్వహించే ప్రదేశాలు క్యూ లైన్ లు త్రాగునీటి సౌకర్యం వాహనాల పార్కింగ్ తదితర ప్రదేశాలను సోమవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కొండ కింద భాగం నుండి దర్శనానికి వెళ్లే భక్తులకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బందికి ఏర్పాట్లు గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మరోసారి రెచ్చిపోయిన బోరు మోటర్ దొంగలు

పామూరు, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 17.



పామూరు మండలంలోని వెంకటాపురం గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం వీరం రెడ్డి మస్తాన్ రెడ్డి కి చెందిన పొలంలో బోరు మోటర్ ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించడం జరిగింది. దానికి యజమాని పోలీస్ స్టేషన్లో ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. తిరిగి మరల అదే గ్రామంలో ఆదివారం రాత్రి మరొక బోరు మోటర్ ను దుండగులు ఎత్తుకెళ్లారు. యజమాని ఉదయాన్నే పొలం లోకి వెళ్ళి బోరు మోటర్ దగ్గరకు వెళ్లగా బోరు మోటర్ కనిపించలేదు దీనితో యజమాని తీవ్ర దిగ్భ్రాంతి కి లోనయ్యారు. వెను వెంటనే రెండు బోరు మోటర్ లు దొంగలు తీసుకెళ్లడం జరిగింది. 2 బోరు మోటర్ విలువ సుమారు 1,50000 ఉంటుందని అన్నారు. వెంటనే దొంగలను పట్టుకొని న్యాయం చేయాలని బాధితుడు మస్తాన్ రెడ్డి కోరారు.

## ప్రైవేట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా శెట్టిపి సూర్య ప్రకాశ్ రెడ్డి

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 17:**



సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో జరిగిన సమావేశంలో సత్యసాయి జిల్లా అధ్యక్షుడిగా ధర్మవరం పట్టణానికి చెందిన శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది హిందూపురం పట్టణానికి చెందిన జిల్లా ఉపాధ్యక్షుడిగా ముక్తియార్ జనరల్ సెక్రెటరీ రామ్ మోహన్ కదిరి పట్టణానికి చెందిన ఆర్గనైజేషన్ సెక్రటరీ వినోద్ అడ్వైజర్ కమిటీ మెంబర్ గా మల్లికార్జున ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లాకు చెందిన అన్ని ప్రైవేట్ మెడికల్ ల్యాబ్ లకు సంబంధించిన సమస్యలు వచ్చిన వాటిని పరిష్కారం చేయుటకు ప్రయత్నిస్తాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ నవీన్, సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్స్ సురేంద్ర రెడ్డి ప్రతాప్ రెడ్డి గోపాల్ రెడ్డి అనిల్ ఇమ్రాన్ అబ్దుల్లా అంజి జిల్లాకు చెందిన అన్ని నియోజవర్గాల ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత



**స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 17**

మోటార్ సైకిల్ పై తరలిస్తున్న 4,92 వేల విలువగల 19.68 కేజీల ఎండు గంజాయినీ పట్టుకొని నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న డోర్నకల్ పోలీసులు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం మధ్యాహ్నం డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ క్రాస్ రోడ్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓడి 30 ఎఫ్ 9190 మరియు ఒడి 30ఎఫ్ 4659 నెంబర్ గల రెండు మోటార్ సైకిల్ పై ఒడిస్సా కి చెందిన నలుగురు వ్యక్తులు రెండు బ్యాగులతో వస్తుండగా వారిని ఆపి తనిఖీ చేయడంతో వారి వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ఇద్దరు పంచులను పిలిచి వారి సమక్షంలో విచారించగా వారి పేర్లు 1) సమర భూమియా,2) సీసీఎల్,3) మహాదేవ్ మండల,4) ఉమేష్ మండల, అనే నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు

## పి.ఎం.డి.ఎస్ పంటలతో నెలకు సారం




**అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 17**

శ్రీ సత్యసాయి జిల్లా డి. పి. ఎం లక్ష్మణ్ నాయక్ ఆదేశాల మేరకు, పి. ఎం.డి.ఎస్ పంటలతో రైతులు మెరుగైన లాభాలు పొందడమే కాకుండా నెలను సారవంతం చేసే శక్తి పి. ఎం. డి. ఎస్ పంటలకు ప్రకృతి వ్యవసాయం డివిజన్ ఇన్చార్జ్ రమేష్ తెలియజెసారు స్థానిక అమరాపురం మండల పరిధిలో లోని ప్రకృతి వ్యవసాయ రైతులు మల్లప్ప, నరసింహ మూర్తి , శ్రీనివాస్. పి. ఎం.డి.ఎస్ లో సాగు చేస్తున్న పొలాలను డివిజన్ ఇంచార్జ్ రమేష్ అండ్ యూనిట్ ఇంచార్జ్ ఎస్. శివ కుమార్, సి. దేవిరమ్మ, లక్షిణరసప్ప సోమవారం రోజున పరిశీలించడం జరిగినది ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిబందిమాట్లాడుతూ బీడు భూములలో కంది, అలసంద, సజ్జ,ఆముదం, అనుములు వంటి ప్రధాన పంటలు వేసి వీటితో పాటు ఇరవైఐదు రకాల జీవవైవిధ్య రకాల విత్తనాలను రైతులతో వేయించారు పి. ఎం. డి. ఎస్ పంటల ద్వార నేల సారవంతం అవుతుందని తద్వారా వచ్చే ఖరీఫ్ కాలం లో రైతులు సాగు చేసే పంటలలో దిగుబడి బాగా వచ్చి రైతులు అధిక లాభాలు పొందుతారని ఈ ఒక్క పి. ఎం. డి. ఎస్ పంటల విదానాన్ని మడకశిర డివిజన్ పరిధి లో గల ఐదు మండలాలలో విరివిగా ప్రకృతి వ్యవసాయ రైతులు అవలంబిచాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల ఏ ఓ మంజునాథ్, యూనిట్ ఇంచార్జెస్, ఎన్ ఎఫ్ ఐ ఐసీఆర్పీఎస్, తదితరులు రైతులు పాలగొన్నారు.

## బీసీ రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారు ఈనెల 18న హాజరు కావాలి

**ఎంపీడీవో సాయి మనోహర్**

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 17:**



ధర్మవరంమండల పరిధిలోని బీసీ రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు అందరూ కూడా ఈ నెల 18వ తేదీ ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటలకు హాజరు కావలసినదిగా ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ లోన్లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులలో చిగుచెర్లలో 44 మంది, దర్మనమలలో 59 మంది, ఏలుకుంట్లలో 15 మంది, మల్లా కాలువలో 43 మంది, నేల కోటలో 32 మంది రావులచెరువులో 134 మంది మొత్తం 327 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. తదుపరి తనతో పాటు బ్యాంకు అధికారులందరూ కూడా లోను దరఖాస్తులను పరిశీలించడం జరిగిందని తెలిపారు. తదుపరి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఈనెల 19వ తేదీన పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. కావున లబ్ధిదారులు గమనించి సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

# అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి






### ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు

**సి యస్ పురం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 17:**

నిలవ నీడ లేని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడంలో ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిఎస్పురం మండల కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి సిఎస్పురం మండల తహాశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఇండ్లు లేని పేదలు నిరసన తెలియజేశారు. అనంతరం మండల తహాశీల్దర్ మంజునాథ్ రెడ్డి కి అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అర్జీలు పెట్టుకొని కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పేదలు ఇళ్ల స్థలాలకు నోచుకోలేదని అన్నారు ప్రజా ప్రతినిధులు అధికారులు చిత్తశుద్ధితో పేదల సమస్యలు పరిష్కరించే పరిస్థితిలో లేరని విమర్శించారు. అన్యాక్రాంతమవుతున్న భూములు, స్థలాలను కాపాడలేని అధికారులు ప్రజాప్రతినిధులు పేదల నివాసాలపై ప్రతాపం చూపుతున్నారని న్యాయపరంగా పేదలకు కోరినా స్థలాలు ఇవ్వడం లేదని ఆరోపించారు వెంటనే మండల కేంద్రంలో ఇంటి స్థలం లేని అర్హులైన పేదలందరికీ స్థలాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు గుర్రం లక్ష్మయ్య, పోలా అన్నయ్య, పోలా తిరుపతమ్మ, ఎన్ నాగమ్మ, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఊసా రాజ్యలక్ష్మి, సిఐటియు కార్యకర్తలు సిహెచ్ అంకంరావు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమానికి విశేష స్పందన

**ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్**



**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 17:**

ధర్మవరం పట్టణములోని ఆర్డీవో కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమానికి స్పందన రావడం జరిగిందని ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమో ద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ధర్మవరం డివిజన్ పరిధిలోని ఏడు మండలాలలో ధర్మవరం 3, బత్తలపల్లి 4, తాడిమర్రి 2, ముదిగుబ్బ 01, రామగిరి 0, కనగానపల్లి 1, చెన్నె కొత్తపల్లి 01, ఆఫ్లైన్ 3 మొత్తము వెరసి 15 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా పట్టణ పరిధిలోని 40 వార్డులలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, సంబంధిత అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వడం జరుగుతోందని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో రెండు దరఖాస్తులు రావడం జరిగిందని వారు తెలిపారు. పట్టణ సమస్యలపై పట్టణ ప్రజలు ఎప్పుడైనా సరే తమకు ఫిర్యాదు చేయవచ్చునని, శానిటరీ సెక్షన్ విభాగంలో ప్రత్యేక శ్రద్ధను ఘనపరుస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా పట్టణంలో ఎవరైనా భవన నిర్మాణాలు చేపడితే తప్పనిసరిగా పురపాలక సంఘ కార్యాలయం నుండి టౌన్ ప్లానింగ్ను తప్పక అనుమతి తీసుకోవాలని తెలిపారు.

## పుట్టెంట్రుకల వేడుకలలో పాల్గొన్న బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి



**కురిచేడు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 17:**

కురిచేడు మండలం, పొట్లపాడు గ్రామంలోని యోగయ్య స్వామి మఠం వద్ద దర్శి మండలం, ఎర్రఓబనపల్లి గ్రామానికి చెందిన బాదం నాగార్జున రెడ్డి కుమార్తె, కుమారుల పుటెంట్రుకల కార్యక్రమం సోమవారం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. వీరివెంట జడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు యన్నాబత్తుల వెంకటసుబ్బయ్య, జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అదికార ప్రతినిధి గోగులమూడి లింగారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు పోతిరెడ్డి నాగిరెడ్డి, ఊట్ల వెంకటేశ్వర్లు, నుసుం ప్రతాప్ రెడ్డి, ఆరుద్ర రెడ్డి, అంకె గోపాలకృష్ణ, మండల సోషల్ మీడియా ప్రచార కమిటీ అధ్యక్షులు సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 17:**



ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అప్పట్లో ఇచ్చిన హామీ మేరకు ఆంధ్రప్రదేశ్లో పనిచేస్తున్న అంగనవాడి వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ రేపు రాబోయే శాసనసభ సమావేశాల్లో తీర్మానం చేయాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం మెమోరండంనీ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్ డి యాసీన్, అంగన్వాడి కార్యకర్తలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్,ఏఐటియుసి నాయకులు ఎస్కే కాసిం పీరా,ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ కనిగిరి ప్రాంత కన్వీనర్ వై శైలజ, సీనియర్ నాయకులు కే కుమారి డి దీపిక కే పద్మ ఎస్.కె జులేఖ , ఆర్. దుర్గా సి.హెచ్ స్వాతి, కే .దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు హాజరు శాతాన్ని పెంచాలి

**మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**

**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 17:**



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హా జరు శాతాన్ని పెంచాలని కనిగిరి మున్సి పల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సో మవారం కనిగిరి పట్టణంలోని దేవాంగ నగర్ ప్రభుత్వ ఉర్దూ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు హాజరు పట్టిన రికార్డులు తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు విద్యార్థులు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలకు వచ్చామా? పోయామా? అని కాకుండా విధులు పట్ల బాధ్యతయుతంగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. ప్రభుత్వం విద్య పట్ల ఎంతో వ్యయం ఖర్చు చేసి విద్యార్థులకు అవసరమైన వసతులను కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు బడి బయట తిరగకుండా పాఠశాలలో చేరే విధంగా ఉపా ధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. పాఠశాలలకు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఉపాధ్యాయు లు విద్యార్థులు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు దీవెన ఆదిలక్షి షానాజ్ పాల్గొన్నారు.

## టైమ్స్ ఐకానిక్ అఫ్ హెల్త్‌కేర్ అవార్డు అందుకున్న డాక్టర్ కడియాల లలిత్ సాగర్

### కిడ్నీ సర్జన్ గా ఏపీలోనే టాప్ 5గా నిలిచిన లలిత్ సాగర్

### కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకున్న లలిత్ సాగర్

**దర్శి, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 17:**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే యూరాలజీ వైద్య విభాగ సేవలందించడంలో టాప్ 5 కిడ్నీ సర్జన్ గా డాక్టర్ కడియాల లలిత్ సాగర్ నిలిచారు. ఇందుకు గాను టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'టైమ్స్ ఐకానిక్ ఆఫ్ హెల్త్ కేర్' అవార్డును డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దక్కించుకున్నారు. విశాఖపట్నంలో శనివారం రాత్రి జరిగిన 'టైమ్స్' మెగా కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా అందుకున్నారు. ఐకానిక్ లీడర్ హెల్త్ కేర్ పేరిట అత్యుత్తమ వైద్య సేవలందించిన వైద్యులకు టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రతి ఏటా ప్రతిభావంతులను ఎంపిక చేసి ఈ అవార్డులను అందజేస్తుంది. ఇందులో భాగంగా టైమ్స్ ఐకానిక్ ఆఫ్ హెల్త్ కేర్– 2025 ను కిడ్నీ (యూరాలజీ ) సర్జన్ డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అందుకున్నారు. ఈ అవార్డు అందుకోవడమనేది యూరాలజీ వైద్య విభాగం పట్ల ఆయన అంకితభావం, నైపుణ్యం, నిబద్ధతకు గుర్తింపు గా చెప్పుకోవచ్చు. వైద్యరంగంలో ప్రముఖ కిడ్నీ సర్జన్ గా సేవలందించడంలో నాణ్యతను మెరుగు పరచడానికి డాక్టర్ కడియాల లలిత్ సాగర్ చేసిన ప్రయత్నాలు ప్రశంసనీయంగా నిలిచాయి. అవార్డు స్వీకరించిన డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మీడియాతో మాట్లాడుతూ పలువురు వైద్య ప్రముఖుల సమక్షంలో టైమ్స్ ఐకానిక్ ఆఫ్ హెల్త్ కేర్ అవార్డును కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా అందుకోవడం పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం హయాంలోనే వైద్యులకు తగిన ప్రోత్సాహం కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడానికి మంచి వాతావరణం ఏర్పడిందన్నారు. అందుబాటునే ఖరీదైన వైద్యాన్ని కూడా తక్కువ ఖర్చుతో అందించాలనే తన లక్ష్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సమర్థ నాయకుడైన నారా లోకేష్ లే స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తున్నట్లు చెప్పారు. డాక్టర్ కడియాల లలిత్ సాగర్ సతీమణి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సైతం వైద్యరంగంలో అద్భుతమైన గుర్తింపును తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఆమె దర్శి నియోజకవర్గ ఎన్డీయే కూటమి ఇంఛార్జిగా కూడా పనిచేస్తున్నారు. అవార్డు స్వీకరణలో డాక్టర్ కడియాల లలిత్ సాగర్ తో పాటు వారి సతీమణి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, కుమారులు కడియాల అక్షయ్ నంద, అభయ్ వర్ధన్ ఉన్నారు.

మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
RNI No : APTEL/2020/1906
జాతీయ తెలుగు దినపత్రిక






# మా రెమ్యునరేషన్‌తోనే ఈ బిల్డింగ్ నిర్మించాం

కోలీవుడ్ టాప్ హీరో సూర్య, కార్తీ కుటుంబ సభ్యులు అందరూ చెన్నైలోని ఒక ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి కుటుంబ ఆధ్వర్యంలో నడుస్తున్న అగరం ఫౌండేషన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభోత్సవంలో సందడిగా కనిపించారు. ఈ కార్యక్రమంలో సూర్య తండ్రి నటుడు శివకుమార్, సోదరి బృందా, జ్యోతికతో పాటు వారి పిల్లలు అందరూ పాల్గొన్నారు. సుమారు ఏడాది తర్వాత ఈ కార్యక్రమం కోసం ముంబై నుండి చెన్నైకి జ్యోతిక పిల్లలతో పాటు వచ్చారు. అగరం ఫౌండేషన్ అనేది నటుడు సూర్య నేతృత్వంలోని ఎడ్యుకేషనల్ ఫౌండేషన్. గత 20 సంవత్సరాలుగా, అతని కుటుంబ సభ్యులు అట్టడుగు ఆర్థిక వర్గాల విద్యార్థులకు వారి కలలను సాధించడంలో సహాయం చేస్తున్నారు. చెన్నైలో ఫౌండేషన్ కొత్త కార్యాలయాన్ని ఇటీవల ప్రారంభించారు. తమిళంలో అగరం అంటే 'అ'కారం... అంటే తొలి అక్షరం అని సూర్య తెలిపారు. ఈ ఫౌండేషన్‌కు తెలుగువారు భారీ స్థాయిలో విరాళాలు అందించినట్లు గతంలో సూర్య ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. అయితే, బిల్డింగ్ నిర్మాణానికి సంబంధించి తమ సొంత డబ్బుతో నిర్మించామన్నారు. సుమారు 20 ఏళ్ల పాటు కష్టానికి ప్రతిఫలం ఈ భవనం అంటూ ఆయన చెప్పుకొచ్చారు. పిల్లల విద్య కోసం తమ సంస్థకు వచ్చిన విరాళాల నుంచి ఒక్క రూపాయి కూడా బిల్డింగ్ నిర్మాణం కోసం ఉపయోగించలేదన్నారు. సినిమా నుంచి తమకు వచ్చిన రెమ్యునరేషన్‌లో కొంత మొత్తాన్ని దాచిపెట్టి నిర్మించామన్నారు. ప్రస్తుతం ఏడాదికి 700–800 మందికి మాత్రమే సహాయం చేయగలుగుతున్నామని ఆయన అన్నారు. భవిష్యత్‌లో ఈ సంఖ్యను పెంచేందుకే ఈ భవన నిర్మాణం చేశామని ఆయన తెలిపారు. సూర్య తండ్రి శివకుమార్ అతని కుటుంబ సభ్యులు చాలా అరుదుగా బహిరంగంగా కనిపిస్తారు. ఈ ఫోటోలలో ఆయన సతీమణి లక్ష్మితో పాటు వారి కుటుంబ సభ్యులు అందరూ ఉన్నారు. ప్రస్తుతం నెట్టింట వీడియోలతో పాటు ఫోటోలు కూడా వైరల్ అవుతున్నాయి.

# షాహిద్‌తో ఉన్న ఈ చిన్నారి గుర్తుందా..?



సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్స్ సినిమాలతో కంటే సోషల్ మీడియాతోనే ఎక్కుగా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. హీరోయిన్స్ ఫోటోలను నెటిజన్స్ సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తెగ షేర్ చేస్తూ ఉంటారు. సందర్భం ఏదైనా సరే ఆ హీరోల ఫోటోలు, లేదా హీరోయిన్స్ ఫోటోలు నెట్టింట దర్శనమిస్తూ ఉంటాయి. తాజా ఓ హీరోయిన్ చైల్డ్ హుడ్ ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. పై ఫొటోలో షాహిద్ కపూర్ తో ఉన్న నటి ఎవరో గుర్తుపట్టారా.? ఆమెకు తెలుగులో విపరీతమైన క్రేజ్ ఉంది. అంతే కాదు నార్త్ లోనూ ఈ భామను ఓ రేంజ్ ఫాలోయింగ్ ఉంది. 12 ఏళ్ల వయసులోనే స్టార్ హీరోయిన్ రేంజ్ ను అందుకుంది. ఇంతకూ ఆమె ఎవరో కనిపెట్టరా.? పెద్ద కష్టమేమీ కాదు. పై ఫొటోలో స్కూల్ డ్రస్ లో క్యూట్ గా ఉన్న ఆ చిన్నది. ఇప్పుడు కుర్రాళ్లను కవ్విస్తున్న హాట్ బ్యూటీ. చేసింది తక్కువ సినిమాలే కానీ తన నటనతో మెప్పించింది. అలాగే విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. ఇప్పుడు గ్లామర్ గేట్లు ఎత్తేసి.. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తుంది. ఆమె మరెవరో కాదు క్రేజీ భామ అవికా గోర్. చిన్నారి పెళ్లికూతురు సీరియల్ ద్వారా పాపులర్ అయ్యింది ఈ ముద్దగుమ్మ. ఈ సీరియల్ తో తెలుగు, హిందీ భాషల్లో అభిమానులను సొంతం చేసుకుంది. ఆతర్వాత టీనేజ్ లో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో ఉయ్యాలా జంపాల సినిమాతో హిట్ అందుకుంది. ఈ సినిమాలో తన క్యూట్ పర్ఫామెన్స్ తో ప్రేక్షకులకు దగ్గరయింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. కానీ ఈ అమ్మడు స్టార్ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకోలేకపోతుంది.



# దాన్ని దాచిపెట్టా


సాయిపల్లవి.. ఈ పేరుకు రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, దక్షిణ భారతదేశం అంతటా ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఉంది. ఆమె అందం, హుందాతనంకి అభిమానులు ఫిదా అయిపోతుంటారు. గ్లామరస్ రోల్స్‌కి దూరంగా ఉంటూనే తన నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారు సాయిపల్లవి. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె ఓ ఆసక్తికర విషయాన్ని బయటపెట్టారు. అదేంటో కాదు.. ఆమె జాతీయ అవార్డు అందుకోవాలని ఆశపడుతున్నారట. అందుకోసం ఓ వస్తువును కూడా దాచి పెట్టిందట ఈ సుందరి. సాయిపల్లవి నటించిన 'గార్గి' చిత్రానికి జాతీయ అవార్డు వస్తుందని అంతా అనుకున్నారు. కానీ, చివరకు నిరాశే ఎదురైంది. ఓ ఇంటర్వ్యూలో సాయిపల్లవి ఏం చెప్పిందంటే.. తనకి 21 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు వాళ్ల మామ్మ ఓ చీర ఇచ్చిందని.. అది తన పెళ్లిలో కట్టుకోమని చెప్పినట్లు సాయిపల్లవి పేర్కొన్నారు. అయితే ఆ తర్వాత మూడు సంవత్సరాలకే తాను ఇండస్ట్రీకి వచ్చానని.. వచ్చిన తొలినాళ్లలో ఏదో ఒక ప్రతిష్టాత్మక అవార్డు అందుకుంటానని నమ్మకం ఉండేదని.. అప్పట్లో జాతీయ అవార్డు ఎంతో గొప్ప కాబట్టి అదే తనని వరిస్తుందని భావించినట్లు తెలిపారు. ఆ అవార్డు అందుకున్న రోజు తాను ఆ చీర కట్టుకుందామని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు.



# అదీ నాకు దక్కిన అదృష్టం

తనకు పట్టిన అదృష్టం గురించి నటి మీనాక్షి చౌదరి చెబుతూ తెగ సంబరపడిపోతోంది. కెరీర్ ప్రారంభంలో చిన్న హీరోల సరసన నటిస్తూ మంచి బ్రేక్ కోసం ఎదురుచూసిన ఈ బ్యూటీ ఆ తర్వాత స్టార్ హీరోలతో కలిసి నటించే అవకాశం రావడంతో పాపులర్ అయ్యింది. ముఖ్యంగా తెలుగులో మహేష్ బాబు కథానాయకుడిగా నటించిన గుంటూరు కారం చిత్రంలో నటించే అవకాశాన్ని పొందింది. ఆ చిత్రంలో పెద్దగా నటించడానికి అవకాశం లేకపోయినా బాగానే గుర్తింపు పొందింది. కోలీవుడ్‌లోనూ అలాంటి అవకాశంతోనే పాపులర్ అయ్యింది. నటుడు విజయ్ కథానాయకుడిగా నటించిన గోట్ చిత్రంలో ఆయనకు జంటగా నటించే అవకాశం రావడం, అందులోనూ ఈమె పాత్ర ఒక పాట, రెండు మూడు సన్నివేశాలకే పరిమితమైనప్పటికీ గుర్తింపు మాత్రం బాగానే వచ్చింది. అయితే ఈ చిత్రం నటించడానికి అంగీకరించి తొందరపడ్డాను అనే అభిప్రాయాన్ని నటి మీనాక్షి చౌదరి ఇటీవల ఒక భేటీలో వ్యక్తం చేయడం విశేషం. ఏదేమైనా సింగపూర్ సలూన్ అనే చిన్న చిత్రంతో కోలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన మీనాక్షి.. ఆ తర్వాత విజయ్ ఆంటోని కథానాయకుడు నటించిన కొలై చిత్రంలో ముఖ్య పాత్రలో నటించింది. ఆ తర్వాత గోట్ చిత్రంలో దళపతి విజయ్‌కి జంటగా నటించే అవకాశం వరించింది. అదేవిధంగా దుల్కర్ సల్మాన్‌కు జంటగా నటించిన లక్కీ భాస్కర్ చిత్రం తెలుగు, తమిళ భాషల్లోనూ మంచి విజయాన్ని అందుకుంది. ఇకపోతే ఇటీవల ఈమె తెలుగులో వెంకటేష్ సరసన నటించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రం కూడా మంచి విజయాన్ని సాధించడంతో చాలా ఖుషీలో ఉంది. కాగా నటి మీనాక్షి చౌదరి ఇటీవల ఒక భేటీలో పేర్కొంటూ గత ఏడాది తనకు చాలా ప్రత్యేకంగా గుర్తుండిపోతుందని చెప్పింది. సినిమాల్లో చాలా ఏళు ్లగా అనుభవం ఉన్న చాలామందికి వైవిధ్య భరిత కథల్లో నటించే అవకాశాలు ప్రస్తుతం లభించడం లేదని, అలాంటిది తన కెరీర్ ఆరంభ దశలోనే పలు వైవిధ్య భరిత కథల్లో నటించే అవకాశాలు రావడం సంతోషంగా ఉందని చెప్పుకొచ్చింది. అన్నట్టు ఇటీవల గ్లామర్ విషయంలో ఈ అమ్మడు మోతాదును పెంచిందనే చెప్పాలి.

# లవ్ ఎంటర్‌టైనర్ 'కాలగమనం'



పిపిఆర్ ఫిలిమ్స్ పతాకంపై రాజా బిరుదుల, లావణ్య రామారావు, చినబాబు ప్రధాన పాత్రధారులుగా సుధాకర్ బుర్రి దర్శకత్వంలో తెరకెక్కిన లవ్, యూత్ ఫుల్ ఎంటర్టైనర్ "కాల గమనం'. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఏపీ ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు, హరిహర వీరమల్లు నిర్మాత ఏయం రత్నం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఫిలిం ఛాం బర్ సెక్రటరీ మోహన్ గౌడ్‌తో పాటు చిత్ర యూనిట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఏయం రత్నం మాట్లాడుతూ.. 'ఈ సినిమా టైటిల్ కాలగమనం ఇప్పటి పరిస్థితు లు అనుగుణంగా ఉన్నట్టుంది. ఈ సినిమా సక్సెస్ అయ్యి నిర్మాతకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను'అని అన్నారు. చిత్ర దర్శక నిర్మాత సుధాకర్ బుర్రి మాట్లా డుతూ 'లెజెండరీ ప్రొడ్యూసర్ ఏయం రత్నం గారు మా పోస్టర్‌ను ఆవిష్కరించడం మా అదృష్టంగా భావిస్తున్నాము. సక్సెస్ ఫుల్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన ఆయన చేతులు మీదుగా ఈ పోస్టర్ ఆవిష్కరణ జరగటం మాకు ఎంతో బలాన్ని ఇచ్చింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలన్ని పూర్తయ్యాయి. మార్చి చివరలో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాం' అని తెలిపారు. హీరో రాజా మాట్లాడుతూ.. 'నేను ఈ చిత్రంలో నటించినందుకు గర్వపడుతున్నాను. ఈ చిత్రం తప్పకుండా నాకు ఓ ల్యాండ్ మార్క్ అవుతుందని ఆశిస్తున్నాను'అని పేర్కొన్నారు.